



తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక






సంపుటి - 04 సంచిక - 207 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ గురువారం 5 సెప్టెంబర్ 2024 హైదరాబాద్ పేజీలు : 8 వెల రూ. 6/-


## హైడ్రా'పై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆసక్తికర వ్యాఖ్యలు


- హైదరాబాదులో అక్రమ నిర్మాణాలను కూల్చేస్తున్న హైడ్రా
- బుడమేరు గురించి మాట్లాడుతూ హైడ్రా ప్రస్తావన తెచ్చిన పవన్
- హైడ్రాతో సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్నది రైటేనని వెల్లడి



**అమరావతి అక్షర విజేత,**
ఇటీవల కాలంలో ఎక్కువగా వినిపిస్తున్న పేరు హైడ్రా. హైదరాబాదులో అక్రమ నిర్మాణాల అంతు తేల్చుతున్న ఈ వ్యవస్థ, కబ్జాదారుల పాలిట సింహస్వప్నంలా మారింది. తాజాగా, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ విజయవాడ వరదలకు కారణమైన బుడమేరు గురించి మాట్లాడుతూ హైడ్రా ప్రస్తావన తీసుకువచ్చారు. "బుడమేరు పరీవాహక ప్రాంతం అంతా ఇళ్లు కట్టేశారు. ఈ విషయంలో సంబంధింత యంత్రాంగానికి, మున్సిపాలిటీకి, పంచాయతీలకు రెస్పాన్సిబిలిటీ ఉంది. హైడ్రా వంటి వ్యవస్థను తీసుకువచ్చి వీటన్నింటినీ తొలగించవచ్చు. కానీ కొన్ని సమస్యలు వస్తాయి. హైదరాబాద్ లో చెరువులు, నదీ పరీవాహక ప్రాంతాల్లో ఇళ్లు కట్టడం చూశాను. ఇబ్బందులు రావా అనుకునేవాడ్ని! అన్నీ కట్టేసిన తర్వాత కూల్చేయడం కాదు... ఇలాంటి వాటిని ముందే నివారించేలా చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా అధికారులు వాళ్ల బాధ్యతను వాళ్లు నిర్వర్తించాలి. ఇప్పుడు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా వచ్చాక అక్రమ నిర్మాణాలను కూలగొట్టేస్తా మంటున్నారు. ఆయన చేస్తున్నది రైటే. అయితే మనం కూడా ఇలాగే వ్యవహరించాలంటే... అనేక సామాజిక సమస్యలు, సామాజిక ఉద్రిక్తతలు తలెత్తే అవకాశం ఉంది. దీని గురించి ఆలోచించాల్సిన అవసరం ఉంది" అని పవన్ కల్యాణ్ వివరించారు.



# వరద ప్రాంతాల్లో అంబులెన్సులు



- ప్రతి గ్రామ సచివాలయంలో ఒక మెడికల్ క్యాంప్
- ప్రతి కుటుంబానికి 25 కిలోల బియ్యంతో పాటు నిత్యావసరాలు
- చనిపోయిన వారిని గుర్తించి కుటుంబాలకు అప్పగింత
- లోకేశ్‌కు బుడమేరు రక్షణ బాధ్యతల పర్యవేక్షణ
- మంత్రులు,అధికారులు, కలెక్టర్లతో సీఎం చంద్రబాబు టెలి కాన్ఫరెన్స్





**అమరావతి అక్షర విజేత,**
వరద ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యల్లో భాగంగా అంబులెన్స్‌లను పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయకచర్యలపై మంత్రులు, జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ఆయన టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రతి కుటుంబానికి సాయం అందించాలన్నారు. వరదల్లో చనిపోయిన వారిని గుర్తించి వారి కుటుంబాలకు అప్పగించాలని చెప్పారు. ఎవరూ రాకపోతే ప్రభుత్వం తరఫునే గౌరవంగా అంత్యక్రియలు నిర్వహించాలని చెప్పారు. ప్రతి సచివాలయంలో ఒక మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రతి కుటుంబానికి నిత్యావసరాలు అందజేయాలి. 25 కిలోల బియ్యం, లీటర్ పామాయిల్, 2 కిలోల ఉల్లిపాయలు, 2 కిలోల బంగాళదుంపలు, కిలో చక్కెర ఇవ్వాలి. మొబైల్ రైతుబజార్లు ఏర్పాటు చేసి తక్కువ ధరకు కూరగాయలు అందజేయాలి. ముంపు ప్రాంతాల్లో 2లో


# వరదబాధితులను ఆదుకోవడంలో విఫలం

- ముఖ్యమంత్రిగా చంద్రబాబు అనర్హుడు
- నీటమునిగిన పలు కాలనీల్లో జగన్ పర్యటన

**అక్షర విజేత, విజయవాడ**
వరద బాధితులను ఆదుకోవడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఫెయిల్ అయ్యారని మాజీ సీఎం జగన్ విమర్శించారు. బాధితులను ఆదుకునేందుకు ఏమీ చేయడం లేదని అన్నారు. ఎక్కడా రిలీఫ్ క్యాంపులు లేవని, నిరాశ్రయులైన వారిని తరలించడం కూడా జరగడం లేదని అన్నారు. ముఖ్యమంత్రి పదవిలో ఉండడానికి 2లో







## హైడ్రా తరహాలో బుడమేరు ఆక్రమణలు తొలగించాలి

- విజయవాడ ముంపు జాతీయ విపత్తుగా గుర్తించాలి
- కేంద్రాన్ని కోరిన పిసిసి చీఫ్ షర్మిల





**అక్షర విజేత, విజయవాడ**
విజయవాడ ముంపును జాతీయ విపత్తుగా ప్రకటించాలని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. బుడమేరు రక్షణకు వెంటనే చర్యలు ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణలో హైడ్రా మాదిరి.. బుడమేరు ఆక్రమణలు తొలగించాలని సూచించారు. గురువారం సింగ్‌నగర్ ప్రాంతంలో పర్యటించిన ఆమె.. వరద బాధితులను పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాధితులను పూర్తిస్థాయిలో ఆదుకోవాలని కోరారు. వరద ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు పర్యటించి ప్రజలకు ధైర్యం చెప్పడం మంచి విషయమన్నారు. 'కొంప కొల్లేరు అయ్యింది.. బెజవాడ బుడమేరు అయింది. విజయవాడ వరదలకు బుడమేరే కారణం. వరద నీరు కొల్లేరుకు చేరేలా చర్యలు చేపట్టాలి. ఈ ప్రమాదం రాకుండా చూడాల్సిన భాధ్యత ప్రస్తుతం చంద్రబాబు మీదే ఉంది. బుడమేరుకి రిటర్నింగ్ వాల్ కట్టాలి. వరదల్లో ఇప్పటి వరకు 35 మంది చనిపోయారు. 5లక్షల మంది నష్టపోయారు. ఇది ఘోర విపత్తు. ఇంత పెద్ద విపత్తు సంభవిస్తే ప్రధాని మోదీ కనీసం స్పందించలేదని మండిపడ్డారు. విజయవాడ వరదలు కేంద్రానికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఇక్కడి ఎంపీల మద్దతుతో ప్రధాని అయ్యాననే సంగతి మరిచారు. ఏపీ ప్రజల కష్టాలు మోదీకి కనిపించడంలేదు. వెంటనే స్పందించి జాతీయ విపత్తుగా ప్రకటించాలి. నష్టపోయిన ప్రతి ఇంటికి కనీసం రూ.లక్ష సాయం చేయాలని షర్మిల డిమాండ్ చేశారు.

# వరదబాధితులకు సాయంగా టాలీవుడ్

- ఇరు రాష్ట్రాలకు కోటి సాయం ప్రకటించిన మెగాస్టార్

**హైదరాబాద్, అక్షర విజేత,** దేశంలో ఎప్పుడు, ఎలాంటి కష్టం వచ్చినా టాలీవుడ్ పరిశ్రమ కూడా తనవంతుగా సాయం అందిస్తోంది. గత నెలలో కేరళ వాయనాడ్ వరదల నేపథ్యంలో మొదటగా స్పందించి సాయం అందించింది టాలీవుడ్ మాత్రమే. ఇప్పుడు మన రెండు 2



## ఏపీ, తెలంగాణ సీఎంల సహాయనిధికి నారా భువనేశ్వరి రూ. 2 కోట్లు విరాళం

**అమరావతి : అక్షర విజేత,**
భారీ వర్షాల కారణంగా నష్టపోయిన రెండు తెలుగు రాష్ట్రాల బాధితులను ఆదుకోవడానికి దాతల నుంచి విరాళాలు వెల్లువెత్తుతున్నాయి. హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ నేతృత్వంలో ఏపీ సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి 2



## వరదబాధితులను ఆదుకోవడంలో విఫలం



చంద్రబాబు అనర్హుడని అన్నారు. అధికారంలోకి వచ్చి 4 నెలలు అవుతున్నప్పటికీ.. అధికారులు అందరికీ తనకు నచ్చినట్లుగా పోస్టింగ్‌లు ఇచ్చుకున్నారని అన్నారు. అలాంటి అధికారులు తప్పు చేసేలా చంద్రబాబు ఎలా వ్యవహరించారని జగన్ ప్రశ్నించారు. విజయవాడ లోని న్యూ రాజరాజేశ్వరి పేటలో నీట మునిగిన కాలనీల్లో వైఎస్ జగన్ పర్యటించారు. అక్కడ వరద బాధితులతో మాట్లాడారు. ఆ తర్వాత మీడియాతో మాట్లాడారు. ఇది పూర్తిగా మ్యాన్ మేడ్ ఫ్లడ్స్ అని జగన్ మరోసారి పునరుద్ఘాటించారు. క్రిష్ణా నది కరకట్ట మీద ఉన్న చంద్రబాబు ఇంటిని ముంపు నుంచి కాపాడేందుకే క్రిష్ణాలోని నీటిని బుడమేరులోకి గేట్లు ఎత్తి వదిలారని జగన్ మరోసారి చెప్పారు. దాని వల్లనే బుడమేరు నుంచి వరద విజయవాడను ముంచెత్తిందని అన్నారు. గురువారమే వరద రాబోతోందని తెలిసినప్పుడు.. డ్యామ్ మేనేజ్‌మెంట్ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. అసలు ప్రణాళికబద్ధంగా వ్యవహరించి ఉంటే పరిస్థితి ఇలా ఉండేది కాదని జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. రాజరాజేశ్వరి పేట వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన ఆయన.. బాధితులను పరామర్శించారు. అనంతరం.. చంద్రబాబు సర్కార్ అలసత్వంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్షాలు, వరదల గురించి ముందస్తు సమాచారం ఉంది. అయినా కాస్తో కూస్తో ఆదుకునే ప్రయత్నమూ చేయలేదు. ఎక్కడా రిలీఫ్ క్యాంప్‌లు లేవు. ప్రజలపై చంద్రబాబుకు కనికరం లేదు. విజయవాడలో ఏ కాలనీకి వెళ్లినా.. ఇదే పరిస్థితి కనిపిస్తోంది. వరదతో చంద్రబాబు ఇల్లు మునిగిపోయింది. తన ఇంట్లో ఉండే పరిస్థితి లేదు కాబట్టే కలెక్టరేట్ కార్యాలయంలో ఉండి బిల్డప్ ఇస్తున్నారు.

## వరదబాధితులకు సాయంగా టాలీవుడ్



ఉభయ తెలుగు రాష్ట్రాలు వరదల వల్ల తీవ్రంగా నష్టపోయిన నేపథ్యంలో బాధితులను ఆదుకునేందుకు టాలీవుడ్ సెలబ్రిటీలు చాలామంది ముందుకొచ్చి విరాళాలు ప్రకటిస్తున్నారు. ఇప్పటికే జూనియర్ ఎన్టీఆర్, సూపర్ స్టార్ మహేష్ బాబు, పవన్ కల్యాణ్, బాలకృష్ణ, విశ్వక్ సేన్, సిద్దు జొన్నలగడ్డ, కథానాయిక అనన్య నాగళ్ల, యాంకర్ స్రవంతి, దర్శకుడు త్రివిక్రమ్, నిర్మాతలు రాధాకృష్ణ, వంశీ, ఆయ్ మూవీ టీం తమవంతు సాయంగా ప్రకటించగా తాజాగా మెగాస్టార్ చిరంజీవి రూ. 50 లక్షల చొప్పున రెండు తెలుగు రాష్ట్రాలకు రూ. కోటి విరాళం ప్రకటించారు. గత నెలలో వయనాడ్ వరదల నేపథ్యంలోనూ చిరంజీవి ఆ రాష్ట్ర సీఎం సహాయ నిధికి రూ. కోటి ఇవ్వడం విశేషం. ఈ సందర్భంగా చిరంజీవి తన సోషల్ మీడియా ద్వారా స్పందిస్తూ.. వరద ప్రభావం వల్ల ప్రజలకు కలిగిన, కలుగుతున్న కష్టాలు నన్ను కలిచివేస్తున్నాయి. పదుల సంఖ్యలో అమాయక ప్రాణాలు కోల్పోవడం ఎంతో విషాదకరం. తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల నిర్దేశరలో రెండు ప్రభుత్వాలు శాయాశక్తులా పరిస్థితిని మెరుగు పరచడానికి కృషి చేస్తున్నాయి. మనందరం ఏదో విధంగా సహాయక చర్యల్లో పాలుపంచుకోవాల్సిన అవసరం ఉంది. ఈ ప్రక్రియలో భాగంగా రెండు రాష్ట్రాల్లో ప్రజల ఉపశమనానికి తోడ్పాటుగా నా వంతు కోటి రూపాయలు సీఎంల రిలీఫ్ ఫండ్‌కు చెరో 50 లక్షలు విరాళంగా ప్రకటిస్తున్నాను. ఈ విపత్కర పరిస్థితులు తొందరగా తొలగిపోవాలని, ప్రజలంతా సురక్షితంగా ఉండాలని భగవంతుని ప్రార్థిస్తున్నానని అంటూ తన సానుభూతిని తెలియజేశారు.

## ఏపీ, తెలంగాణ సీఎంల సహాయనిధికి

### నారా భువనేశ్వరి రూ. 2 కోట్లు విరాళం

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు రూ. కోటి చొప్పున విరాళాలను ప్రకటించారు. ఈ విరాళాలను ఏపీ, తెలంగాణ సీఎంల సహాయ నిధికి పంపనున్నట్లు ఆమె ఎక్స్‌వేదిక ద్వారా ప్రకటించారు. సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ విరాళం అందజేశారు. తెలుగు రాష్ట్రాలకు చెరో రూ. 10 లక్షలు చొప్పున విరాళం ప్రకటించారు. ఈ మొత్తాన్ని చెక్కుల రూపంలో ఢిల్లీలోని ఏపీ, తెలంగాణ భవన్‌ల రెసిడెంట్ కమిషనర్లకు అందజేశారు. ఈ సందర్భంగా వరద సహాయ కార్యక్రమాల్లో పాల్గొంటున్న రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులను అభినందించారు. ఈ కష్ట కాలంలో ప్రతి ఒక్కరూ ముందుకొచ్చి తమకు చేతనైనంత సాయం చేయాలని పిలుపునిచ్చారు.

## బోకోహరామ్ మిలిటెంట్ల ఘాతుకం

### - విచ్చలవిడి కాల్పుల్లో వందమంది అమాయకుల మృతి

**న్యూఢిల్లీ,అక్షర విజేత**

మిలిటెంట్ల దాడుల్లో 100 మందికి పైగా మృతి చెందిన ఘటనా ఆఫ్రికా దేశం నైజీరియాలో చోటు చేసుకుంది. ఈశాన్య రాష్ట్రం యోబేలో బొకోహరమ్ మిలిటెంట్లు గ్రామాలపై విరుచుకుపడ్డారు. యోబేలోని తర్మువా కౌన్సిల్ ప్రాంతంలో 60 మంది ఉగ్రవాదుల బైకులపై వచ్చి గ్రామస్థలపై దాడి చేశారు. ఇళ్లలోకి చొరబడి విచక్షణ రహితంగా కాల్పులు జరిపారు. భవనాలను తగలబెట్టి బీభత్సం సృష్టించారు. ఈ ఘటనలో 102 మంది చనిపోయినట్లు అక్కడి పోలీసులు గుర్తించారు. ఇంకా చాలా మంది జాడతెలియలేదని, మృతుల సంఖ్య మరింతా పెరిగే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు. 2009 లో నైజీరియా ప్రభుత్వంపై తిరగుబాటుకు దిగిన బొకోహరమ్ మిలిటెంట్లు తరచూ గ్రామస్థులపై దాడులకు పాల్పడుతున్నారు. బొకోహరమ్ కార్యకలపాల గురించి గ్రామస్థులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో నిఘా వర్గాలు అనేక మంది బొకోహరమ్ సభ్యులను మట్టుబెట్టారు. అందుకు ప్రతికారంగానే దాడులకు పాల్పడినట్లు గ్రామస్థులు తెలిపారు.

# వరద ప్రాంతాల్లో అంబులెన్సులు

విస్తృతంగా చర్యలు చేపట్టి సాధారణ స్థితికి తీసుకొస్తున్నాం. మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షలు పరిహారాన్ని ప్రభుత్వం తరఫున అందించాలి. జ్వరాల నుంచి జాగ్రత్తలపై కరపత్రాల ద్వారా ప్రజలను చైతన్యపరచాలి. ఎవరికి ఏ మెడిసిన్ కావాలన్నా అందుబాటులో ఉంచాలి. పంటనష్టంపై అంచనాలు నమోదు చేయాలని చంద్రబాబు తెలిపారు. మరోవైపుఅకాల వర్షాలు వల్ల మళ్ళీ బుడమేరుకు వరద ప్రవాహం పెరిగింది. దీంతో బుడమేరుకు గండ్లు పడిన ప్రదేశంలో యుద్ధ ప్రాతిపదికన చర్యలకు అధికారులు ఉపక్రమించారు. కొండపల్లి శాంతినగర్ వద్ద బుడమేరుకి మూడు చోట్ల గండ్లు పడ్డాయి. 200 మీటర్ల మేర గండ్లు పడడంతో కవులూరు, ఈలప్రోలు రాయనపాడు, సింగినగర్ మీద బుడమేరు విరుచుకుపడింది. వరద ఉధృతి తగ్గడంతోఇరిగేషన్ అధికారులు గండ్లను పూడుస్తున్నారు. గండ్లు పడడానికి ప్రధాన కారణం గత వైసీపీ ప్రభుత్వంలో అక్రమ మట్టి తవ్వకాలేనని రైతులు అంటున్నారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.మరోవైపు బుడమేరుకు పడిన గండ్లు పూడ్చివేత కార్యక్రమాలను పర్యవేక్షించాల్సిందిగా మంత్రి లోకేష్‌ను సీఎం చంద్రబాబు ఆదేశించారు. బుడమేరు కుడి, ఎడమ ప్రాంతాల్లో పడిన గండ్లు గురించి నారా లోకేష్..
అధికారులను అడిగి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. వీలైనంత త్వరగా గండ్లు పూడ్చేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. గండ్లు పూడ్చివేత పనులను పర్యవేక్షించడానికి బుడమేరు వద్దకు లోకేష్ బయలుదేరి వెళ్లారు. మంత్రి లోకేష్ పర్యవేక్షణలో విజయవాడలో సహాయ చర్యలు యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతున్నాయి. వరద బాధితులకు ఉదయమే ఇళ్లకు వెళ్లి 1200 మంది టీడీపీ కార్యకర్తలు టిఫిన్, పాలు అందజేశారు. వరద ప్రభావానికి గురైన 36 వార్డుల్లో మంత్రులు, ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో ముమ్మరంగా సహాయ కార్యక్రమాలు జరుగుతున్నాయి.అకాల వర్షాల వల్ల మళ్ళీ బుడమేరుకు వరద ప్రవాహం పెరిగిందని, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం రాత్రి, బుధవారం తెల్లవారుజామున మైలవరం, ఎగువ ప్రాంతమైన ఖమ్మం ఏరియాలో వర్షాలు పడటం వల్ల బుడమేరుకు 10 వేల



క్యూసెక్కుల నీటి ప్రవాహం వస్తోంది. కొండపల్లి శాంతినగర్ ఎర్రబడ్జి వద్ద ఉన్న చెరువు కట్ట కూడా తెగిందన్నారు. దయచేసి చెరువుల గండ్లను తక్షణమే పూడ్చాలని విజ్ఞప్తి చేశారు. అలానే బుడమేరు పరివాహక ప్రాంత ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తను గొల్లపూడి మార్కెట్ యార్డులో ఉన్నానని, జక్కంపూడి కాలనీలోని వరద బాధితులకు ఆహారాన్ని పంపించే పనిలో నిమగ్నమై ఉన్నానన్నారు. అత్యవసరమైతే తనకు ఫోన్ చేయాలని వసంత కృష్ణ ప్రసాద్ విజ్ఞప్తి చేశారు.

# బుడమేరు విశ్వరూపమే విజయవాడకు శాపం

### - సగం బెజవాడాపై అనకొండలా విజృంభణ

### - అధికారుల నిర్లక్ష్యంతో నష్టం రెట్టింపు

**అక్షర విజేత, విజయవాడ**

చూడడానికి పెద్ద సైజు మురికి కాలువలా ఉండే బుడమేరు ఎప్పుడు వరదలు వచ్చినా విశ్వరూపం చూపిస్తుంది. దీనికి కారణం కాలువలను ఆక్రమించి ఇల్లు నిర్మించుకోవడంతో అది వరదలు వచ్చినప్పుడు తన ప్రతాపం చూపిస్తోంది. ఎప్పుడు వదలు వచ్చినా బడమేరు ఉప్పొంగ కుండా ..వరద నష్టం లేకకుండా జరగడం లేదు. ఇదేదో డ్రైనేజీలే అనుకునేంతగా ఉన్నా.. వరదల సమయంలో పెద్దసైజు నదిలా బుడమేరు విజృంభిస్తుంది. ఇప్పుడు విజయవాడ ఊరును.. ఏరుగా మార్చేసి కన్నీరు పెట్టేలా చేసింది. సగం విజయవాడను ముంచెత్తింది. బెజవాడకు ఏంటీ బుడమేరు శాపం? అసలేం జరిగింది? అధికారుల అలసత్వమే కొంప ముంచిందా? విజయవాడకు చేరక ముందే బుడమేరు ప్రతాపం మొదలైంది. దారిలో కనిపించిన ఊరునల్లా ముంచుకుంటూ వచ్చిన బుడమేరు.. ఆదమరిచి ఉన్న బెజవాడ మీద జల సర్పంలా విరుచుకుపడింది. ఆనకట్ట తెగిన అనకొండలా.. సింగ్ నగర్ ప్రాంతాన్ని మింగేసింది. బుడమేరకు పడ్డ గండ్లు, దాని ధాటికి తెగిపోయిన చెరువులు.. విజయవాడతో పాటు నాలుగైదు పల్లెటూళ్లను కూడా నామరూపాలు లేకుండా చేసింది. విజయవాడలో ఆరున్నర లక్షలాది మందికి నిలువ నీడ లేకుండా చేసింది. ఊరును ముంచేసింది. అంటే బెజవాడలో మూడో వంతుమంది బుడమేరు బారిన పడ్డారని చెప్పాల్సిందే. విజయవాడకు దాదాపు 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ వెలగలేరు రెగ్యులేటర్ ద్వారానే బుడమేరు వరదను కంట్రోల్ చేస్తారు. విజయవాడలో చూడడానికి చిన్న కాలువలా ఉండే బుడమేరు.. ఇదిగో ఈ వెలగలేరు నుంచే బయల్దేరి.. మహోగ్ర వరద రూపంలో విజయవాడలో జల విలయం సృష్టించింది.

మైలవరం, ఏ కొండూరు, జీ కొండూరు కొండల్లో పుట్టే బుడమేరు..వెలగలేరు రెగ్యులేటర్ దగ్గర రెండుగా చీలుతుంది. ఒక ప్రవాహం ఇబ్రహీంపట్నం, ఆగిరిపల్లి మీదుగా కృష్ణా నదిలోకి వెళుతుంది. మరో పాయ.. విజయవాడ నగరం మీదుగా వెళ్లి.. కొల్లేరుకు చేరుకుంటుంది. విజయవాడలోకి రాకుండా ఈ వరదను ఇబ్రహీంపట్నం మీదుగా కృష్ణా నదికి మళ్లిస్తారు. ఒకవేళ కృష్ణా నదిలో వరద, పోటు ఎక్కువగా ఉంటే.. వరదను విజయవాడలోకి వదులుతారు. మొన్న వర్షాలకు శనివారం సాయంత్రం నాలుగు గంటలకు బుడమేరులో వేలాది క్యూసెక్కుల వరద పోటెత్తింది. దీంతో వెలగలేరు రెగ్యులేటర్ నుంచి బుడమేరు వరదను విడుదల చేశారు. అటు కృష్ణా నదిలో వరద ప్రవాహం పెరగడం, ప్రకాశం బ్యారేజీకి వరద ఉధృతి ఎక్కువవడంతో.. బుడమేరు వరదను విజయవాడ వైపునకు వదిలేశారు. వెలగలేరు రెగ్యులేటర్ ద్వారా కృష్ణలోకి వరదను వదిలినా.. అది నదిలోకి వెళ్లే పరిస్థితి లేకపోవడం, వెనక్కి తన్నే అవకాశం ఉండడంతో.. విజయవాడలోకి నీటిని వదిలేశారు. బుడమేరుకు వచ్చిన భారీ వరదను విజయవాడలోకి వదిలేసిన అధికారులు.. ప్రజలను అప్రమత్తం చేయడంలో నిర్లక్ష్యం, అలసత్వం వహించారు. ప్రజలను సరైన సమయంలో అప్రమత్తం చేయడంలో అధికారులు విఫలమయ్యారు. దీంతో ఆదివారం ఉదయం.. జనం నిద్ర లేచే సమయానికి విజయవాడ మీద బుడమేరు విరుచుకుపడింది. డజన్ల కొద్దీ కాలనీలు నీట మునిగిపోయాయి. 10 అడుగుల పైన వరద రావడంతో జనం కకావికలమైపోయారు. ఇక బుడమేరు విజయవాడకు వెళ్లే దారి పొడవునా విధ్వంసం సృష్టించింది. అనేక చెరువులకు, కాలువలకు కొన్ని వందల చోట్ల గండ్లు పడేలా చేసింది. బుడమేరుకు ఈ స్థాయిలో వరద వస్తుందని ఊహించలేదు. దీనికితోడు అధికారుల నిర్లక్ష్యం, విజయవాడ పరిసరాల్లో ఆక్రమణలు.. ఇలా అన్నీ కలిసి బెజవాడను ముంచెత్తాయి. ఇప్పుడు దాని ప్రభావం ఎంత అన్నది నష్టం అంచనాల్లో తేలుతుంది.

### ఘనంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక

# కార్యదర్శి మల్లెల రాజేష్ నాయుడు పుట్టినరోజు వేడుకలు

- మెగా రక్తదాన శిబిరానికి స్పందన.. స్వచ్ఛందంగా తరలివచ్చి రక్తదానం చేసిన 72 మంది
- చిలకలూరిపేట ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో 80 మంది రోగులకు బ్రెడ్లు పండ్లు పంపిణీ
- బాపూజీ వృద్ధాశ్రమం సాయి ప్రశాంతి వృద్ధాశ్రమాలలో అన్నదానం
- కొండ్రుపాడు రహదారి పక్కన నివసిస్తున్న ఎస్టి(యానాది) 250 మందికి అన్నదానం.. దుప్పట్ల పంపిణీ

**అక్షర విజేత చిలకలూరిపేట**

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, ఎం ఆర్ ఫౌండేషన్ చైర్మన్ మల్లెల రాజేష్ నాయుడు పుట్టినరోజు వేడుకలు బుధవారం చిలకలూరిపేట లో ఘనంగా జరిగాయి. చిలకలూరిపేట పట్టణంలోని ఎన్నార్టీ సెంటర్లో ఉన్న శ్రీ శ్రీనివాస ఫంక్షన్ హాల్ లో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. 72 మంది స్వచ్ఛందంగా ఈ శిబిరంలో పాల్గొని రక్త దానం చేశారు. ముందుగా టీమ్ ఎం ఆర్ ఎన్ టీడీపీ ఆధ్వర్యంలో రాజేష్ నాయుడు కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఏర్పాటుచేసిన కేకును పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, మల్లెల రాజేష్ నాయుడు అభిమానులు, కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నాయకులు చిలకలూరిపేట ఏరియా ప్రభుత్వ వైద్యశాలలో 80 మంది రోగులకు బ్రెడ్లు పండ్లు పంపిణీ చేశారు. పట్టణంలోని బాపూజీ వృద్ధాశ్రమం, సాయి ప్రశాంతి వృద్ధాశ్రమాలలో అన్నదాన కార్యక్రమాలు జరిగాయి నరసరావుపేట రోడ్డులో కొండ్రుపాడు వద్ద రోడ్డు పక్కన నివసిస్తున్న ఎస్టీ (యానాది) వాసులు 250 మందికి అన్నదానం చేశారు. మంగళవారం అర్ధరాత్రి కోట నాగపూర్ణ చంద్రరావు ఆధ్వర్యంలో కేక్ కటింగ్, దుప్పట్ల పంపిణీ జరిగింది. రక్త దాన శిబిరం వద్ద ఇంటూరి మణికంఠ ఆధ్వర్యంలో 300 మందికి బోజన సౌకర్యం ఏర్పాటు చేశారు. కార్యక్రమాల్లో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి పదో వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి, 15 వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, మల్లెల కోటేశ్వరరావు, కౌన్సిలర్లు షేక్ జమీలా, చెమిటిగంటి పార్వతీదేవి, షేక్ నసీమబేగం, నాగురా, బిట్రా రాజేంద్ర, గాలి బుచ్చయ్య ,



ఎం.వి రత్నారెడ్డి, గుంజి వీరాంజనేయులు, తోట బ్రహ్మస్వాములు, యాదాల సుజాత, తిమ్మిశెట్టి కోటేశ్వరరావు, బొంతా రమణయ్య, బొంతా తిరుపతయ్య, నిశ్శంకర పిచేశ్వరరావు, గుంజి బాజీ, ఉప్పు గోపి, తోట సురేష్, మిరియాల సురేష్, అల్లం ఆంజనేయులు, కటకంశెట్టి వీరబ్రహ్మం, కటకంశెట్టి శ్రీనివాసరావు, రామిశెట్టి తాండవేశ్వరరావు, సయ్యద్ ఇక్బాల్, గౌస్, నాగూర్, షేక్ వలి, వడ్లాన అలెగ్జాండర్, చోటు సుభాని, తోట కోటి, శ్రీనివాసరావు, మాద కోటేశ్వరరావు, అల్లం సాంబశివరావు, ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రత్తిపాటి కోటి , చిలకలూరిపేట పట్టణంతోపాటు నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు మల్లెల రాజేష్ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కష్టకాలంలో ప్రజలకు కావాల్సింది సాయం... రాజకీయం కాదు: ప్రత్తిపాటి

## ప్రెస్‌క్లబ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో విజయవాడ వరద బాధితులకు ఆహారం, నీళ్లు జెండా ఊపి ఆహార పదార్థాల వాహనాన్ని ప్రారంభించిన ప్రత్తిపాటి.





**అక్షర విజేత చిలకలూరిపేట**
వరద విలయంలో చిక్కుకున్న కష్టకాలంలో విజయవాడ ప్రజలకు కావాల్సింది సాయం తప్ప రాజకీయం కాదన్నారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. విపత్తు సంభవించిన క్షణం నుంచి పగలురాత్రి ప్రజల సేవలోనే ఉన్న ప్రభుత్వానికి చేతనైనా సాయం చేయాల్సింది పోయి... రాద్ధాంతం చేయాలని చూస్తున్నవాళ్లు ఇకనైనా బుద్ధి మార్చుకుంటే మేలని ఆయన హితవు పలికారు. విజయవాడ వరద బాధితులకు చిలకలూరిపేట నుంచి ఆహార పదార్థాలు, మంచినీళ్ల సరఫరా కొనసాగుతోంది. బుధవారం ప్రెస్‌క్లబ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో ఆహార పొట్లాలు, నీళ్ల సీసాలను ప్రత్యేక వాహనంలో విజయవాడకు తరలించారు. ఈ వాహనాన్ని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు తలోచెయ్యి వేయాలని సూచించారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు బాధితులను ఆదుకోవడం కనీస బాధ్యతన్నారు. వరద బాధితులను ఆదుకునేందుకు ప్రెస్‌క్లబ్ సభ్యులు స్పందించి ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఇదే సమయంలో నీటి మునిగిన పంట లను పూర్తిస్థాయి నష్టంగా పరిగణనలోకి తీసుకుంటామని వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్య దర్శి ప్రకటించడం రైతులకు ఎంతో ఊరటనిచ్చే మంచి విషయమన్నారు. ఈ నిర్ణయం ద్వారా రైతులకు పూర్తిస్థాయి పరిహారం అందే అవకాశం ఉంటుందని, సొంతం కోల్పోయిన అన్నదాత లకు కొండంత అండ అవుతుందని సంతోషం వ్యక్తం చేశారు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు.

# యడ్లపాడు ఎస్ఐకు వచ్చిన సమాచారం ప్రకారము



**అక్షర విజేత కారుచోల**
మండలం లోని కరుచోల గ్రామములో రేకుల షెడ్డులో కోతముక్క ఆడుతున్నారు అనే సమాచారము రాగా యడ్లపాడు ఎస్ఐ వి బాలకృష్ణ మరియు సిబ్బంది వెళ్లి రైడ్ చేయగా కొత్తముక్క ఆడుతున్న 09 మంది మరియు వారి వద్ద నుంచి 7260/- స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్కు తీసుకొని వచ్చి కేసు నమోదు చేశారు.

# టిడిపి నేత మల్లెల రాజేష్ నాయుడు జన్మదిన వేడుకలు

**అక్షర విజేత చిలకలూరిపేట**
చిలకలూరిపేటలో టిడిపి నేత మల్లెల రాజేష్ నాయుడు జన్మదిన వేడుకలు... రక్తదానం, అన్నదానం పలు కార్యక్రమాలను నిర్వహించిన అభిమానులుద









# చిలకలూరిపేట చలివేంద్ర, బోస్ రోడ్లలో నిర్దేశించిన సమయాల్లో కాకుండా లారీల్లో లోడింగ్, అన్లోడింగ్..

## ట్రాఫిక్ నియంత్రణ చేయాలని కోరుతున్న ప్రజలు



**అక్షర విజేత చిలకలూరిపేట**
చిలకలూరిపేట పట్టణంలో మార్కెట్కు అనుకొని వున్న ప్రధాన బజార్లకు వెళ్లాలంటే నరకం అగుబడుతుందని ప్రజలు వాపోతున్నారు. పట్టణంలోని బోస్ రోడ్డు, చలివేంద్ర బజారు, ఇనప కోట్ల బజారు, చౌత్ర సెంటర్ తదితర బజార్లకు కొనుగోలు నిమిత్తం వెళ్లాలంటే గంటలు గంటలు వేచి ఉండాల్సిందే. ఆ ఇరుకు గల్లిలో కూడా ట్రాఫిక్ నియంత్రణ సరిగాలేదని అనేకమంది వాపోతున్నారు. పట్టణంలో చైత్ర సెంటర్,బోస్ రోడ్డు, ఇనుప కోట్ల బజార్లలో పట్టపగలే లారీలు ఆపి లోడింగ్ అన్లోడింగ్ జరుపుతున్నారు. గతంలో ట్రాఫిక్ నియంత్రణ కొరకు సంబంధిత ట్రాఫిక్ నియంత్రించే అధికారులు లోడింగ్ను ఉదయం తొమ్మిది గంటల్లోపు చేసుకోవాలని తదుపరి రాత్రి 9:00 తర్వాత మాత్రమే లారీలు ఆ ప్రాంతానికి వచ్చేట్టు ఏర్పాటు చేశారు. అయితే ఇది గత కొన్ని నెలలుగా నిబంధనల అమలుకు నోచుకోక పట్టపగలే లారీలు లోడింగ్ అన్లోడింగ్ చేయటం ఆటో వారొచ్చి సామాన్ లెక్కిస్తూ రోడ్లకు అడ్డంగా పెట్టడం వల్ల ఆయా ప్రాంతాల్లో అనేకమంది ఇబ్బందుల ఫాలు అవుతున్నారు. సంబంధిత పోలీసు అధికారులు ఇప్పటికైనా ట్రాఫిక్ నియంత్రణ చేసి లోడింగ్ అన్లోడింగ్ సమయాలను తెలియజేసి ఆ ప్రాంతాల్లో ట్రాఫిక్ లేకుండా చేయాలని పలువురు ప్రజలు పోలీస్ అధికారులను కోరుచున్నారు.

# పన్నుల వసూళ్లకు చర్యలు తీసుకోవాలి

**అక్షరవిజేత, రాయదుర్గం ప్రతినిధి సెప్టెంబర్ 4**
రాయదుర్గం పట్టణంలోని మున్సిపాలిటీలో ఆస్తి, నీటి పన్నుల వసూళ్లకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ దివాకర్ రెడ్డి వార్డు సచివాలయాల సూచించారు. మంగళవారం సచివాయాల అడ్మిన్లతో సమావేశాన్ని నిర్వహించారు. మొండి బకాయిల వసూళ్లకు నోటీసులు ఇవ్వాలన్నారు. పట్టణంలో మొత్తం ఆస్తి పన్నులు రూ.7.85 కోట్లు ఉండగా కేవలం రూ. 1. 16 కోట్లు, నీటి పన్నులు రూ. 4. 21 కోట్ల మేర ఉండగా కేవలం రూ. 21 లక్షలు మాత్రమే వసూళ్లైనట్లు తెలిపారు.



# నంద్యాల లో ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం దొరకనుందా

**అక్షరవిజేత.,నంద్యాల** :నంద్యాల జిల్లా ఎస్పీ ఆదేశాల ప్రకారం నంద్యాల ట్రాఫిక్ సీఐ మల్లికార్జున గుప్తా గట్టి చర్యలుతీసుకుంటున్నట్టు ఒక ప్రకటనలో తెలిపారుగతంలో వన్ టౌన్ ఏరియాలో ఉన్నటువంటి మార్కెట్ వద్ద ట్రాఫిక్ అంతరాయాన్ని ఎవరూ కూడానియంత్రించలేక పోయారు కాకపోతే నంద్యాల ట్రాఫిక్ సిఐ తనదైన స్టైల్ లో ట్రాఫిక్ సమస్యకు అంతరాయం లేకుండా చేసి ప్రజల మనల్ని పొందుతున్నాడు.ట్రాఫిక్ సిఐ తెలిపిన ప్రకారం నంద్యాలలో ట్రాఫిక్ సమస్య లేకుండా చేస్తాను అని అలాగే రోడ్లపై అడ్డదిడ్డంగా వెహికల్స్ పెట్టరాదని రూల్స్ పాటించని వెహికల్ లకు సీసీ కెమెరాల ద్వారా మరియు పోలీసులు కెమెరాల ద్వారా ఫోటోలు తీసి ఫైన్లు వేస్తున్నట్టు తెలిపారు అలాగే ప్రతి ఒక్కరు వెహికల్స్ నడిపే ప్రతి వ్యక్తి లైసెన్సు కలిగి ఉండాలని అలాగే ట్రాఫిక్ రూల్స్ పాటించాలని తాము నడిపే వెహికల్ లకు నెంబర్ ప్లేట్లు కలిగి ఉండాలని డ్రంక్ అండ్ డ్రైవ్చేయరాదని ర్యాష్ డ్రైవింగ్ చేసే వారిని సౌండ్ పొల్యూషన్ ఉన్నటువంటి వెహికల్లను సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు అలాగే ఈ మధ్యకాలంలో పోలీస్ మరియు ప్రెస్ కానీ వ్యక్తులు చాలా వెహికలపై పోలీస్ ప్రెస్ అనే స్టిక్కర్లు అతికించి తిరుగుతున్నారని అలాంటివారు దొరుకుతే వెహికల్ సీజ్ చేసి కోర్టుకు పంపడం జరుగుతుంది అని ఒక ప్రకటనలో తెలిపారు.



# గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా జరగాలి

**అక్షరవిజేత, రాయదుర్గం**
రాయదుర్గం నియోజకవర్గం బొమ్మనహాళ్ మండలంలోని గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని, అల్లర్లకు పాల్పడితే చర్యలు తప్పవని ఎస్ఐ నబీరసూల్ హెచ్చరించారు. మంగళవారం బొమ్మనహాళ్ స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో గణేష్ ఉత్సవ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఎస్ఐ మాట్లాడుతూ ఈ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి మాత్రమే వేడుకలకు అనుమతి ఇస్తున్నట్లు తెలిపారు.



# ఆర్టీసీ బస్సు సర్వీసు ప్రారంభించిన ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు

**అక్షరవిజేత, రాయదుర్గం ప్రతినిధి సెప్టెంబర్ 4ం**
రాయదుర్గం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ లో నూతన సర్వీస్ను ప్రారంభించిన ఎమ్మెల్యే కాలువ ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చవలసిన బాధ్యత కార్మికులపై ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు బుధవారం ఆర్టీసీ బస్టాండ్ లో రాయదుర్గం నుండి అనంతపురం ఎక్స్ప్రెస్ నూతన బస్ సర్వీస్ ను ఆయన ప్రారంభించారు గ్రామీణ ప్రజలు రవాణా సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని ప్రజలకు అనుగుణంగా బస్ సర్వీసులు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు ఆదేశించారు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం జరిగిందని కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు






# ముంపు బారిన పడ్డ ప్రతి పంచాయతీకి లక్ష చొప్పున విరాళం:: డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

**అక్షర విజేత విశాఖ బ్యూరో::**
వరద బాధితుల సహాయార్థం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయ నిధికి కోటి రూపాయల విరాళం ప్రకటించి మరోసారి తన పెద్ద మనసు చాటుకున్నారు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, అలాగే రాష్ట్రంలో ముంపునకు గురైన ప్రతి పంచాయతీకి లక్ష రూపాయలు చొప్పున 400 గ్రామ పంచాయితీలకు విరాళంగా నాలుగు కోట్ల రూపాయలను వ్యక్తిగతంగా ప్రకటించారు, అలాగే తెలంగాణ ముఖ్యమంత్రి సహాయ నిధికి కోటి రూపాయల విరాళం పవన్ కళ్యాణ్ ప్రకటించగా మరోపక్క డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో పంచాయతీరాజ్ ఉద్యోగులు వరద బాధితులకు అండగా నిలిచారు, ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సహాయ నిధికి తమ ఒక్కరోజు జీతాన్ని విరాళంగా ప్రకటించి పంచాయతీరాజ్ జాయింట్ యాక్షన్ కమిటీ డిప్యూటీ సీఎం కలిసి 1,64 వేల మంది ఉద్యోగుల ఒక్కరోజు మూలవేతనం 14 కోట్ల రూపాయలను, అలాగే పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం 75 లక్షల



రూపాయలు, గ్రామీణ నీటిపారుదల శాఖ ఉద్యోగులు 10 లక్షల రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధికి అందజేస్తున్నట్లుగా తమ లేఖ ద్వారా తెలియజేశారు, ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఉద్యోగులను అభినందించారు.

# తెలుగుదేశం వైఎస్ఆర్ సీపీ మధ్య ఘర్షణ





**అక్షరవిజేత, రాయదుర్గం ప్రతినిధి**
రాయదుర్గం నియోజకవర్గం ఈరేహాల్ మండలంలోని కళ్లెం గ్రామంలో తెలుగుదేశం వైఎస్ఆర్సిపి వర్గీయులు మధ్య జరిగిన ఘర్షణలో ఏడుగురు గాయపడ్డారు మంగళవారం రాత్రి సుమారు 9 గంటల సమయం లో లారీ ఢీకొని వృద్ధుడు తీవ్రంగా గాయపడ్డారు ఆ సమయంలో ఆ వృద్ధున్ని ఆసుపత్రికి తీసుకెళ్లేందుకు టిడిపి వర్గానికి చెందిన రాజు ఆటో తీసుకెళ్తుండగా అప్పటికే అక్కడ వైసిపి వారిని పక్కకు తప్పుకోవాలనడంతో ఘర్షణ చోటుచేసుకుంది వైసిపి వర్గీయులు రాజు జయరాం ఓబన్నే టిడిపి వర్గీయులు పై దాడి చేశారు అలాగే ఆనంద్ కుమార్ స్వామి ఓబులేసు శివాలపై టిడిపి వర్గాలు దాడి చేశాయి దీంతో గాయపడిన ముగ్గురు టీడీపీ కార్యకర్తలు నలుగురు వైసిపి కార్యకర్తలను రాయదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి వారి కుటుంబ సభ్యులు తరలించారు

# బుడమేరు వరదలకు సి. ఎస్. ఐ పాస్టర్ శ్యాంబాబు మృతి

**అక్షర విజేత, కృష్ణా జిల్లా బ్యూరో**
విజయవాడ సింగ్ నగర్ కు చెందిన రెవ. తగరం శ్యాంబాబు బుడమేరు వరద లో కొట్టుకుపోవటంతో మృతి చెందారు. ఆయన విజయవాడలోని చిట్టి నగర్ లో సి. ఎస్. ఐ చర్చ్ లో పాస్టర్ గా పని చేస్తున్నారు. ఆదివారం ప్రార్థన ముగించుకొని సింగ్ నగర్ లో ఉన్న ఇంటి కి వెళ్దామని బయలుదేరగా బుడమేరు ఉధృతి కారణంగా చిట్టి నగర్ ఉండిపోయారు. వరద తగ్గిందని సింగ్ నగర్ ఇంటికి వెళ్ళే క్రమంలో రోడ్డు ప్రక్కన ఉన్న గొయ్యిలో కూరుకుపోయి వరదలో కొట్టుకుపోయారు. పోలీసు వారి గాలింపు చర్యల్లో పాస్టర్ శ్యాంబాబు మృతదేహం కనిపించడంతో వారి బంధువులకు సమాచారం అందించారు.పాస్టర్ శ్యాం బాబు మృతిపట్ల సి. ఎస్. ఐ బిషప్ టి.జార్జ్ కోర్నిలియోస్,కృష్ణా,గుంటూరు,ఉభయ గోదావరి జిల్లాల కు దినరీ ఛైర్మన్ లు,పాస్టర్ లు,సంఘ సభ్యులు ప్రగాఢ సంతాపం తెలిపారు.



# వరద బాధితులకు అండగా ఏపీ టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్

**అక్షర విజేత విశాఖ బ్యూరో:**
తొటి వాళ్లు ఆపదలో ఉన్నప్పుడు చేసే సహాయంను ఆ సహాయం పొందే వాళ్ళు ఎప్పటికీ మర్చిపోలేరు, పదవులను వెలగబెట్టి కింద వాళ్లతో పని చేయించి తానే ఆ పనిని చేసినట్లు కొందరు నాయకులు ఫోటోలకు ఫోజులిస్తుంటారు, మరికొందరు నాయకులు తామే స్వయంగా రంగంలోకి దిగి ప్రాణాలకు తెగించి తోటి వారిని రక్షించే దిశగా అడుగులు వేస్తారు, అటువంటి నాయకుడే ప్రజలకు చేరువవుతాడు, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారు ఆ కోవకు చెందిన నాయకుడే గాజువాక నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్,ఈయన పార్టీకి చేసిన సేవలను గుర్తించిన చంద్రబాబు నాయుడు రాష్ట్ర తెలుగుదేశం పార్టీకి అధినాయకుడిని చేశాడు, ఒక పార్టీకి అధ్యక్షుడు అయిన వ్యక్తి వరద బాధితులను తానే స్వయంగా ఏరులై పారుతున్న వరదలోకి దిగి వరదలో అవస్థలు పడుతున్న జనాన్ని రక్షించే దిశగా ప్రయత్నం చేస్తున్నారు, ఇటువంటి నాయకులను ప్రజలు ఎల్లవేళలా ఆదరిస్తారు అన్నది నగ్నసత్యం.



# ప్రతి ఒక్కరు మట్టి విగ్రహాలను వినియోగించాలి....

**అక్షర విజేత కోటనందూరు.**
.పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అన్నారూ తెలుగు దేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు.వినాయక చవితి వస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలను వినిగించాలని కోరిన యనమల ఇందుకోసం విద్యార్థులు తమ కర్తవ్యాన్ని నిర్వర్తించడం అభినందనీయమన్నారు.తొండంగి .మండలం పెరుమాళ్ళపురం గ్రామానికి చెందిన సూర్య విద్యాలయం విద్యార్థులు తయారు చేసిన మట్టి విగ్రహాన్ని తేటగుంట క్యాంప్ కార్యాలయంలో యనమల రామకృష్ణుడు అందజేసారు.ఈకార్యక్రమంలో యనమల రాజేష్,కొయ్యా కేశవ్,కొయ్యా సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.



# వినాయక మండపాలకు అనుమతులు తప్పనిసరి

**- ఎస్సై చంద్రశేఖర్ రామసముద్రం**



**అక్షర విజేత సెప్టెంబర్ 4,**
మండలంలో ఏర్పా టుచేసే వినాయక మండ ెపాలకు ముందస్తు అనుమతి తీసుకోవాలని స్థానిక ఎస్సై చంద్రశేఖర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిర్వహణ కమిటీ తగిన ఆధారాలతో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పండుగ రోజు నుండి నిమజ్జనం వరకు మండపం వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుం డా చూసుకోవాలని స్పష్టం చేశారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# వినాయక మండపాల వద్ద ఆ పనులు మాత్రం చేయకండి..



# ఆన్లైన్లో సద్వినియోగం చేసుకోండి రాయదుర్గం అర్బన్ సిఐ జయానాయక్

**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**
రాయదుర్గం పట్టణంలోనిమున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వినాయక చవితి సందర్భంగా బుధవారం వినాయక ఉత్సవ సమితి సభ్యులకు మరియు పట్టణంలోని వివిధ మండపాల సభ్యులకు మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ పోరాళ్ళు శిల్ప ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా అర్బన్ సిఐ జయ నాయక్ తహసిల్దార్ ఫణికుమార్. మున్సిపల్ కమీషనర్ దివాకర్ రెడ్డి వినాయక చవితి ఉత్సవ సమితి సభ్యులతో కార్యక్రమం మరియు నిమజ్జన ఏర్పాటు చేశారు ఇందులో భాగంగా వినాయక మండపాల నిర్వాహకులు వినాయక చవితి పందిళ్ళ ఏర్పాటుకు సింగిల్ విండో క్లియరెన్స్ విధానం, అనుమతులకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలి. పోలీస్, అగ్నిమాపక, పురపాలక, విద్యుత్ శాఖల నుండి ఏకకాలంలో అనుమతి ఇవ్వడమే సింగిల్ విండో విధానం యొక్క ముఖ్య ఉద్దేశం. కార్యనిర్వాహకులు 7995095800 మొబైల్ నంబర్ కు వాట్సాప్ ద్వారా హాయ్ అని సందేశం పంపిస్తే, విధి విధానాలు రిప్లై వస్తాయి, అని తెలిపారు వెబ్సైట్ లో కార్యనిర్వాహకుల వివరాలు ఎక్కించాలి అన్నారు, ఆఫీసుల చుట్టూ తిరగకుండా సింగిల్ విండో విధానాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేసారు. ప్రజలు ఈ విధానాన్ని సద్వినియోగ పరుచుకోవాలని విజ్ఞప్తి చేశారు. మరియు నిమజ్జన కార్యక్రమంలో పాల్గొనే ప్రజల భద్రత దృష్ట్యా వినాయక నిమజ్జనం ప్రాంతాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు నిమజ్జనం పాయింట్ల వద్ద తగిన భద్రత ఏర్పాట్లు చేస్తామని అధికారులు తెలిపారు కావున ప్రతి ఒక్కరు వినాయక ఉత్సవ కార్యకర్తలకు మరియు నిమజ్జన కార్యక్రమంలో పాల్గొనే ప్రజలకు తెలపడం మన భద్రత దృష్ట్యా నిమజ్జన కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చూసుకునేందుకు పోలీసు వారికి మరియు ఇతర అధికారులకు సహకరించి అధికారులు తెలిపిన ప్రాంతాలలో మాత్రమే వినాయక నిమజ్జనానికి ఏర్పాట్లు చేసుకోవలసినదిగా తెలిపారు. ఇతర ప్రదేశంలో అనుమతి లేని, భద్రత లేని ప్రాంతాలలో ఎట్టి పరిస్థితుల్లోను నిమజ్జనానికి ప్రయత్నం చేయరాదని తెలిపారు. వినాయక నిమజ్జన ఊరేగింపు విషయంలో ఏదైనా సమస్యలు వుంటే అధికారుల దృష్టికి, వినాయక ఉత్సవ సమితి దృష్టికి తీసుకురావాలని తెలిపారు.

# రాయదుర్గం అర్బన్ నూతన సిఐగా జయ నాయక్

**అక్షర విజేత ప్రతినిధి**
రాయదుర్గం యుపిఎస్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా జయ నాయక్ శనివారం ఉదయం బాధ్యతలు చేపట్టారు. తిరుపతి వెస్ట్ పోలీస్ స్టేషన్ నుండి ఆయన్ను ఉన్నతాధికారులు రాయదుర్గం పట్టణ పోలీస్ స్టేషన్కు బదిలీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి ఉత్తమ సేవలు అందిస్తానని శాంతిభద్రతలు విధి నిర్వహణలో తనతో అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే మట్కా జూదం గంజాయి పై ఉక్కు పాదం మోపుతామని ప్రజలు ఎవరైనా అసాంఘిక చర్యలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని దీన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ తనకు సహకరించాలని మీడియా ముఖంగా తెలియజేశారు.



# ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తం.

## విజయవాడ వరద బాధితులకు అండగా రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు

## 3000 వేల మందికి భోజనం , 6000 వేల వాటర్ ప్యాకెట్లు పంపిణి



**అక్షర విజేత ,గోకవరం.**

ఆపదలో ఉన్నవారికి నేనున్నానంటూ ధైర్యం ఇస్తూ, ఎవరికీ కష్టం వచ్చినా తాను ఎల్లప్పుడు ముందుంటానని నిరూపిస్తున్నారు విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు. భారీ వర్షాల కారణంగా వరదలో చిక్కుకొని ఆకలితో అలమటిస్తూ, అష్ట కష్టాలు పడుతున్న విజయవాడ వరద బాధితులకు కంబాల శ్రీనివాసరావు అండగా నిలిచారు. ఆయన మన దేశంలో లేనప్పటికీ విజయవాడలోని వాస్తవ పరిస్థితులు, వరదల్లో అక్కడ ప్రజలు పడుతున్న కష్టాలు, బాధలను, వారి దయనీయ స్థితిని చూసి చలించి పోయారు, ఎవరికి కష్టమొచ్చినా తన కష్టంగా భావించే ఆయన తక్షణమే వరదలు చిక్కుకున్న బాధితులకు సహాయ సహకారాలు అందించాలని రామసేన సభ్యులను ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు రంగంలోకి దిగిన రామసేన సభ్యులు నిన్న సాయంత్రం నుంచి రాత్రి పగలు కష్టపడి, శ్రమించి 3,000 మందికి భోజనం ప్యాకెట్లు తయారుచేసారు. భోజనం ప్యాకెట్లను 6,000 వాటర్ ప్యాకెట్స్ ను రెండు వాహనాల్లో వారే స్వయంగా సంసిద్ధమై విజయవాడకు తరలి వెళ్లి వరద ప్రాంతాలైన రామరాజు నగర్, విద్యా ధారపురం, చిట్టినగర్, సింగ్ నగర్, కంసాలిపేట, పలు ప్రాంతాల్లోని వరద బాధితులకు రామసేన సభ్యులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాస రావు ఆమెరికా నుంచి విడుదల చేసిన వీడియో ద్వారా మాట్లాడుతూ వరదల కారణంగా విజయవాడలో ఏర్పడిన దయనీయ పరిస్థితులు చూసి తనకు ఎంతో బాధాకరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు రాత్రి పగలు తిరుగుతూ ప్రజా సేవలు అందిస్తున్నారని, అలాగే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వరద బాధితులకు ఎన్నో సేవలందిస్తున్నారని అన్నారు. తను ఆమెరికా లో ఉన్నపటికి విజయవాడలోని ప్రజల పరిస్థితిలను చూసి నా మనసు అంత అక్కడే ఉందన్నారు.. తమ వంతు సహాయంగా వరద బాధితులకు సహాయం చేయాలని రామసేన సభ్యులకు ఆదేశించగా, రామసేన సభ్యులు, దేవిచౌక్ సేవకులు,తన సిబ్బంది కలిసి రాత్రి పగలు శ్రమించి 3,000 మందికి భోజనం ప్యాకెట్లు తయారు చేసి, వాటితో పాటు ఆరువేల వాటర్ ప్యాకెట్లు రెండు వాహనాలలో స్వయంగా పంపిణీ చేయడానికి విజయవాడ బయలుదేరి వెళ్లారని తెలిపారు. రానున్న కాలంలో ఇటువంటి విపత్తు పరిస్థితులు మరల తలెత్తకూడదని దేవుని ప్రార్థిస్తున్నానని తెలిపారు. అనంతరం రామసేన సభ్యులు ఇనకోటి బాపన్న దొర, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం పాటుపడుతూ, ప్రతిక్షణం ప్రజలకు సేవ చేయడంలోనే తనకు ఆనందం ఉందని, పరితపించే ఏకైక వ్యక్తి విశ్వ హిందు ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు అని అన్నారు. గత కొన్ని రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు విజయవాడ పరిసర ప్రాంతాలు జలమయం అయ్యి, ఆ ప్రాంతంలోని ఇళ్లు, భవనాలు, రోడ్లు నీటిలో మునిగిపోయి అక్కడి ప్రజలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని, సహాయం కోసం అర్థిస్తున్న సన్నివేశాలను కంబాల శ్రీనివాసరావు చూసి, భావద్వేగాలకు లోనై తక్షణమే వారికి సాయం అందించాలని తమను ఆదేశించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఎంతో కష్టపడి వరద బాధితులకు సహాయం చేస్తున్నప్పటికీ, తమ వంతు సహాయంగా బాధితులకు అండగా నిలుస్తున్నామని వెల్లడించారు.ఎంతో దూరం నుంచి విజయవాడ వచ్చి సహాయ కార్యక్రమంలో స్వయంగా పాల్గొని వరద బాధితులకు ఆహారం, త్రాగునీరు అందించిన విశ్వ హిందు ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావును, వారి సిబ్బందిని, విజయవాడ చెందిన పలు శాఖల అధికారులు అభినందించారు ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, తామర్ల రాంబాబు, సత్తి వెంకట రెడ్డి, మందపాటి సతీష్, వానం శ్రీను, దేవి చౌక్ సేవకులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం ఆదేశాల మేరకు బీడీసీ పడిన గండ్లు పరిశీలించిన మంత్రి లోకేష్

**అక్షర విజేత మైలవరం ప్రతినిధి**

ఎన్టీఆర్ జిల్లా, కొండపల్లి,
ఏపీ మానవ వనరులు అభివృద్ధి, ఐటీ ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ శాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ , ఏపీ జలవనరుల శాఖ మాత్యులు నిమ్మల రామానాయుడు తో కలసి మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాదు బుడమేరు డైవర్షన్ ఛానల్ కు పడిన గండ్లను,పరిశీలించారు.ఇటీవల కురిసిన ఆకస్మిక వర్షాల వల్ల బీడీసీకి భారీ గండ్లు పడిన విషయం తెలిసిందే. దీని కారణంగా వరదనీరు పోటెత్తగా బెజవాడతో పాటు, బుడమేరు పరీవాహక ప్రాంతాలు, గ్రామాలు, పొలాలు,జలదిగ్బంధమయ్యాయి.బుడమేరుకు పడిన భారీగండ్లను కొండపల్లి,శాంతినగర్-కవులూరు మార్గంలో వద్ద వారంతా బుధవారం మధ్యాహ్నం పరిశీలించారు. వరద తీవ్రత తగ్గిన వెంటనే ఇక్కడ గండ్లను పూడ్చే పనులు యుద్ధప్రాతిపదికన చేపట్టినట్లు ఎమ్మెల్యే కృష్ణ ప్రసాదు పేర్కొన్నారు.బుడమేరుకు పడిన గండ్ల పూడ్చివేత కార్యక్రమాలను పర్యవేక్షించాల్సిందిగా మంత్రి లోకేష్ ని, సీఎం చంద్రబాబు ఆదేశించారు. బుడమేరు కుడి, ఎడమ ప్రాంతాల్లో పడిన గండను పూడ్చేందుకు తీసుకోవాల్సిన చర్యలపై నారా లోకేష్ అధికారులతో సమీక్ష నిర్వహించి, అనంతరం బుడమేరు గండ్లు పరిశీలనకు వెళ్లారు.ఎన్ని కోట్లు ఖర్చు అయినా గండ్లను త్వరితగతిన పూడ్చాలని మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. ఎప్పటికప్పుడు తాజా పరిస్థితిని వివరించాలని ఆదేశించారు. ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులతో పాటు, ఎన్డీఏ మహాకూటమి నాయకులు పాల్గొన్నారు.



# పంచాయతీ కార్యాలయంలో రికార్డులు మార్పు... పట్టించుకోని అధికార యంత్రాంగం...

**గరగపర్రులో పంచాయతీ రికార్డులు ప్రైవేటు వ్యక్తి చేతుల్లోకి...**

**దర్జాగా గ్రామ పంచాయతీ కార్యాలయంలోనే మార్పులు చేర్పులు...**

**పోలీసులకు, ఉన్నతాధికారులకు ఫిర్యాదు...**

**అక్షరవిజేత,భీమవరం:**
పశ్చిమగోదావరి జిల్లా పాలకోడేరు మండలం గరగపర్రు పంచాయతీ కార్యాలయంలో ఓ ప్రైవేట్ అకౌంటెంట్ దర్జాగా పంచాయతీ కార్యాలయంలో కూర్చుని రికార్డులను తారుమారు చేస్తున్న సంఘటన వెలుగులోకి వచ్చింది . ఇదేమిటని ప్రశ్నించిన గ్రామస్తులపై దురుసుగా మాట్లాడారు. తనను ఆరు నెలల క్రితం బదిలీపై వెళ్లిపోయిన పంచాయతీ కార్యదర్శి కానూరి రాజేష్ పంపించారన్నారు. గతంలో ఎన్నోసార్లు ఈ పంచాయతీ కార్యాలయానికి వచ్చి రికార్డులను సరి చేశానని ఆ వ్యక్తి గొప్పలకు పోయారు. ప్రస్తుత పంచాయతీ కార్యదర్శి లక్ష్మీ ప్రశాంతికి రికార్డులు సరిలేక అప్పగించకపోవడంతో వాటిని సరిచేసి బాధ్యతను రాజేష్ తనకుఅప్పగించినట్లు అకౌంటెంట్ సత్యనారాయణ తెలిపారు. తనను ఎన్నో సార్లు గరగపర్రు. కుముదవల్లి పంచాయతీ కార్యాలయాలకు పిలిపించుకుని రికార్డులు రాయించుకున్నారని చెప్పుకొచ్చారు. ఐలా చేసినందుకు తనకు రోజుకు కొంత నగదు చెల్లిస్తారన్నారు. ఈ విషయంపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరు. మీకు ఇలాంటి అధికారం ఇచ్చారని, ఏ విధమైన అధికారం లేకుండా ఓ ప్రైవేటు వ్యక్తి నేరుగా పంచాయతీ కార్యాలయంలోకి వచ్చి రికార్డులను మార్పు చేయడం ఏంటి ఇక్కడ సిబ్బంది ఏం చేస్తున్నారు అని ప్రశ్నించారు. అసలు రికార్డులు ఉండే బిరువా తాళాలు, పంచాయతీ గది తాళాలు ఎవరు అతనికి ఇచ్చారని ప్రస్తుత పంచాయతీ కార్యదర్శి లక్ష్మీ ప్రశాంతిని ఈ విషయంపై నిలదీశారు. దీనిపై ఆమె మాట్లాడుతూ తాను కార్యాలయానికి వచ్చే సమయానికి సత్యనారాయణ అనే వ్యక్తి రికార్డులను రాస్తూ కనిపించారని తెలిపారు. ఈ పంచాయతీలోని జన కాంట్రాక్ట్ పద్ధతిపై పనిచేస్తున్న కుమారి తాళాలు ఆయనకు ఇచ్చింది ఆమె తెలిపారు. ఈ విషయంపై పాలకోడేరు ఎంపీడీవో, ఈవో పీఆర్డీ లకు ఫిర్యాదు చేశామన్నారు. దీనిపై కుమారి మాట్లాడుతూ గత పంచాయతీ కార్యదర్శి రాజేష్ చెప్పినందునే తాళాలు సత్యనారాయణకి ఇచ్చానని ఆమె తెలిపారు.నాలుగు గంటల చర్చ ఎటువంటి సంబంధం లేని వ్యక్తి పంచాయతీ కార్యాలయంలో రికార్డులు మార్పు చేయడంపై గ్రామస్తులు పంచాయతీ కార్యాలయానికి చేరుకుని నాలుగు గంటల పాటు ప్రశ్నల వర్షం కురిపించారు. ఇటీవల గ్రామంలో నిధుల అవకతవకలు, మౌలిక వసతుల కల్పన వంటి విషయాలపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. ఈ నేపథ్యంలో ఇలా రికార్డులను తారుమారు చేయడం. ఏమిటని తీవ్రస్థాయిలో ఆందోళన చేశారు. ఉన్నతాధికారులు వచ్చి ఈ విషయాలపై బహిరంగ విచారణ జరిపి వాస్తవాలను గ్రామసభ ద్వారా తెలియజేయాలని వారు కోరారు. ప్రైవేట్ వ్యక్తి పంచాయతీ కార్యాలయంలో రికార్డులు మార్పు చేయాలని పంపించిన ఈ సంఘటనపై గ్రామస్తులను పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీస్ సిబ్బంది పంచాయతీ కార్యాలయానికి వచ్చి వివరాలు సేకరించారు.





# మానవత శాంతి రథం ద్వారా కైలాస భూమికి తరలింపు

**అక్షర విజేత, దేవరపల్లి**
దేవరపల్లి: దేవరపల్లి మండలం లో మానవత స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో ఈరోజు భారీ వర్షాల్లో మండలంలోని కురుకూరు గ్రామం నుండి కలగర కాశీ విశ్వనాథం, కృష్ణం పాలెం గ్రామం నుండి పల్లంట్ల లింగమ్మ, చిన్నయ్యగూడెం నుండి వర్ణ కవి వెంకటలక్ష్మి, మరియు కాకినాడ పంతులమ్మ లను వివిధ గ్రామాల నుండి పార్థివ దేహాన్ని దహన సంస్కారానికి మానవత శాంతి రథం ద్వారా కొవ్వూరు గోదావరి తీరని కైలాస భూమికి తరలించామని రాష్ట్ర మానవత కన్వీనర్ బలుసు సత్యనారాయణ తెలియజేసినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో కొన్ని గ్రామాల్లో కైలాస భూములు లేకపోవడం మరియు కైలాస భూములు అభివృద్ధి చేయకపోవడం మరియు కట్టెలు తడిసిపోవడం మరియు దహన కార్యక్రమాలు నిర్వహించే కాటి కాపర్లు లేకపోవడం వల్ల నిత్యం ఇదే పరిస్థితి ఏర్పడుతుంది. కావున ప్రజా ప్రతినిధులు మరియు ప్రభుత్వ అధికారులు మరియు దాతలు ముందుకొచ్చి కైలాస భూములు అభివృద్ధి చేసి కష్టాల్లో మరియు దుఃఖ సమయంలో ఉన్న కుటుంబాల్ని మానవత దృక్పథంతో సహకరించాలని కోరినారు




# తహాశీల్దారు కార్యాలం ఎదుట ధర్నా:సీపీఐ

**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**
బొమ్మణహల్ మండలంలోని నెమకల్లులో స్పాంజ్ ఐరన్ ఫ్యాక్టరీలు వేదజల్లే కాలుష్యంతో నష్టపోతున్న రైతన్నలను తక్షణమే ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ ఆవేదన వ్యక్తం చేశారు సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నాగార్జున ఆధ్వర్యంలో బుధవారం తహశీల్దారు కార్యాలయం ఎదుట బాధిత రైతులతో సీపీఐ రైతు సంఘం నాయకుల నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం తహశీల్దారుకి వినతిపత్రం అందించి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో సీపీఐ రాయదుర్గం తాలూకా కార్యదర్శి నాగార్జున ఉరవకొండ తాలూకా కార్యదర్శి మల్లికార్జున జిల్లా ఏఐటీయూసీ లీడర్ మల్లికార్జున రాయదుర్గం తాలూకా ఏపీ రైతు సంఘం తిప్పేస్వామి సీపీఐ నాయకులు గౌస్ దుర్గన్న హనుమంతు అంజి నెమకల్లు రైతులు క్రీస్టన్నయ్య ప్రకాష్ అనంతమ్మ ఖాసీంబి లక్ష్మి హనుమంత్రాయ్ మల్లప్ప రామాంజి వాసి గెరప్ప హనుమంతు దాదాపు 40మంది పైగా రైతులు తదితరులు పాల్గొన్నారు



# కడపలో పేలిన ట్రాన్స్ ఫార్మర్ 6 బైకులు దగ్ధం

కడప నగరంలోని కోఆపరేటివ్ కాలనీలో సిటీ యూనియన్ బ్యాంక్ ప్రక్కన ట్రాన్స్ఫార్మర్ పేలిపోయింది. దీంతో అక్కడున్న 4 స్కూటర్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. సమాచారం అందుకున్న ఫైర్ స్టేషన్ సిబ్బంది వెంటనే వచ్చి మంటలను అదుపు చేశారు.



# మైలవరం నియోజకవర్గంలో వరద బాధితులకు సహాయక చర్యలు





**అక్షర విజేత మైలవరం ప్రతినిధి**

ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ రూరల్, మైలవరం నియోజకవర్గంలో వరద బాధితులకు సహాయక చర్యలు నిర్విరామంగా కొనసాగుతున్నాయి. నిరాశ్రయులైన వారికి ఆహారం, తాగునీరు, పండ్లు, పాలు పంపిణీ పనులను స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్, పర్యవేక్షిస్తున్నారు. గత ఐదు రోజులుగా గొల్లపూడిలోనే ఉంటూ అధికార, పార్టీ యంత్రాంగాన్ని సమాయత్తం చేస్తూ బాధితులను ఆదుకుంటున్నారు.విజయవాడ రూరల్ మండలంలోని జక్కంపూడి జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎం కాలనీతో పాటు,ఇబ్రహీంపట్నం మండలం, కొండపల్లి మున్సిపాలిటీలో వరద ప్రభావిత ప్రాంతాల్లో నిరాశ్రయులైన వారికి ప్రణాళికా బద్ధంగా పంపిణీ చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చిన ఆహారపు ప్యాకెట్లను భారీగా పంపిణీ చేశారు.వరద బాధితులకు బుధవారం నాడు 56 వేల ఆహారపు ప్యాకెట్లు, 20 వేల యాపిల్స్, 15 వేల అల్పాహార ప్యాకెట్లు, 65 వేల వాటర్ బాటిల్స్, 12 వేల లీటర్ల పాలప్యాకెట్లు అందజేశారు. 20 ట్యాంకర్లతో తాగునీటిని సరఫరా చేశారు.ఎమ్మెల్యే వసంత పిలుపు మేరకు 20 వాటర్ ట్యాంకర్లు గొల్లపూడి మార్కెట్ యార్డ్ వద్దకి చేరుకోగా వాటిని జక్కంపూడి కాలనీలోని అపార్ట్ మెంట్ నిర్వాసితులకు సరఫరా చేశారు. మైలవరం నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్డీఏ మహాకూటమి నేతలు తగిన సహాయ సహకారాలు అందించారు. ఎమ్మెల్యే పిలుపుతో సహాయ కార్యక్రమాలకు యువకులు, కూటమి కార్యకర్తలు స్వచ్ఛందంగా ముందుకొచ్చారు.వాటర్ ట్యాంకర్లకు ఆహార ప్యాకెట్ల వాహనాలను జతజేసి సహాయమందించడానికి ముందుకొచ్చినవారిని సమూహాలుగా విభజించి పోలీస్ సిబ్బంది సహకారంతో సహాయ కార్యక్రమాలకు పురమాయించారు. ఎమ్మెల్యే కేపి,చర్యలతో జక్కంపూడి కాలనీ పరిసర ప్రాంతాల్లో వరద భాదిత సహాయక చర్యలు ఊపందుకున్నాయి.

# వరద ఉధృతి కారణంగా కృష్ణా జిల్లా పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి : జిల్లా ఎస్పీ





**అక్షర విజేత, కృష్ణా జిల్లా బ్యూరో**

కృష్ణా జిల్లాలోని పెదపారుపూడి , నందివాడ మండలంలోని మోపర్రు, పుట్టగుంట, బుడమేరు వరద ఉధృతిని కృష్ణా జిల్లా కలెక్టర్ బాలాజీ, ఎస్పీ గంగాధర రావు పరిశీలించారు. జిల్లాలో అధిక వర్షాలు వరదల కారణంగా బుడమేరు ముంపుకు గురైన ప్రాంతాలైన మోపర్రు, పుట్టగుంట, బుడమేరు కాలువను పరిశీలించారు.

గ్రామాలలోని వీధుల్లో తిరుగుతూ వరద ముంపు పరిస్థితులను పరిశీలించి గ్రామంలోని ప్రజలతో మాట్లాడారు.ఈ క్రమంలో వారు ట్రాక్టర్, ద్విచక్ర వాహనంపై చేరుకొని పుట్టగుంట, మోపర్రు గ్రామాల వద్ద బుడమేరు వరద ముంపు ప్రాంతాలను పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాలాజీ బుడమేరు పొంగి ప్రవహించడం కారణంగా పరిసర ప్రాంతాలు ముంపుకు గురయ్యే అవకాశం ఉందని, ఈ నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు రావాలని విజ్ఞప్తి చేశారు. పునరావాస కేంద్రాలకు చేర్చేందుకు ప్రభుత్వం తరపున బస్సులు, పడవలు సహాయకులను ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యలకు ప్రజలందరూ సహకరించాలన్నారు. ఎస్పీ గంగాధర రావు మాట్లాడుతూ మోపర్రు గ్రామాన్ని తక్షణమే ఖాళీ చేయించి ప్రజలను దగ్గరలోని పునరావాస కేంద్రాలకు తరలించాలని, పొట్టిపాడు, చిన లింగాల, పెదలింగాల, ఉద్దులమెరక , చేగుర్తిపాడు గ్రామాలు ముంపుకు గురయ్యే అవకాశం ఉన్నందున తక్షణమే ఆయా గ్రామాలను ఖాళీ చేయించాలని ఎస్పీ గుడివాడ రూరల్ సీఐ ఎస్.ఎల్.అర్ సోమేశ్వరరావును ఆదేశించారు. బుడమేరు పొంగి ప్రవహించడం కారణంగా పరిసర ప్రాంతాలు ముంపుకు గురయ్యే అవకాశం ఉందని, దీంతో కొన్ని గ్రామాలు ముంపుకు గురై ప్రజలు ఇబ్బందులు పడే అవకాశం ఉందని, ఈ నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, పునరావాస కేంద్రాల వద్ద పోలీసులు విధులు నిర్వహిస్తూ వారికి ఎటువంటి అసౌకర్యానికి గురికాకుండా చూడాలన్నారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రజలను రక్షించేందుకు జిల్లా పోలీసు యంత్రాంగం అన్ని శాఖల సమన్వయంతో ప్రజలను రక్షించడంలో ముందుండాలన్నారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది, పోలీసు అధికారులు సి. ఐ లు సోమేశ్వరరావు, వి. శుభకర్ , కె.వి.వి. ఎన్ సత్యనారాయణ, %ూ×% లు చంటిబాబు, ప్రవీణ్, కె.శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక ఉత్సవాలకు విరాళం వితరణ

**అక్షరవిజేత, అనంతపురం ప్రతినిధి:**

రాయదుర్గం పట్టణం రాజీవ్ గాంధీ కాలనీలోని గజానన భక్తి మండలి ఆధ్వర్యంలో నిర్వహించనున్న వినాయక ఉత్సవాలకు రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి కృష్ణప్ప విరాళం అందించారు. బుధవారం రాయదుర్గం పట్టణంలోని ఆయన నివాసంలో గజానన భక్తి మండలి సభ్యులు కలుసుకొని 25వ వార్షికోత్సవం వినాయక ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు వివరించి అందుకు విరాళం ఇవ్వాలని కోరారు. అందుకు సమ్మతించిన వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు వాల్మీకి యూత్ హరీష్ కుమార్, కుటుంబ సభ్యులతో కలిసి రూ. 5100లు విరాళామందించి స్వామి వారు ఉత్సవాలు రాజకీయ కుల మతాలకతీతంగా నిర్వహించుకోవాలని ఆయన సూచించారు. వినాయక స్వామి ఉత్సవాల సందర్భంగా ఎలాంటి వివాదాలకు తావివ్వకుండా భక్తిశ్రద్ధలతో స్వామివారి ఉత్సవాలు జరుపుకోవాలని ఈ సందర్భంగా ఆయన గజానన భక్త మండల సభ్యులకు తెలిపారు.



## రేవు పూర్ణచంద్రరావుకు మాజీ ఎమ్మెల్యే గ్రంధి ఘన నివాళులు...





**అక్షరవిజేత,భీమవరం:**

వైసిపి పార్టీ సీనియర్ నాయకులు, మాజీ వైస్ ఎంపీపీ రేవు పూర్ణచంద్రరావు మరణం పార్టీకి తీవ్ర నష్టమని ప్రభుత్వ మాజీ విప్, మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. దొంగ పిండి గ్రామంలో ఆయన స్వగృహంలో పూర్ణచంద్రరావు చిత్రపటానికి బుధవారం మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం ప్రజల కోసం నిరంతరం శ్రమించిన పూర్ణచంద్రరావు భౌతికంగా మన మధ్య లేనప్పటికీ ప్రజాభివృద్ధికి కృషి చేసిన ఆయన ప్రజల మనసుల్లో ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు, ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, జడ్పిటిసి కాంగ్రేగుల నరసింహారావు, సర్పంచులు జిల్లా కొండయ్య, చిల్లే వెంకటేశ్వర్లు, కోళ్ల బాలకృష్ణ, తిరుమాని శ్రీనివాస్, ఒడుగు ముత్యాలరావు, ఎంపీటీసీ తిరుమాని తులసిరావు, సొసైటీ మాజీ ప్రెసిడెంట్ రేవు రాంబాబు, యాతం సాయి, తిరుమాని బాలచంద్రరావు, జవ్వాది గణేష్, కోమటి రాంబాబు, నా మన మహేష్, కొల్లాటి సోమరాజు, బస్వాని స్వామి, కొల్లాటి సోమరాజు, రేవు నర్సింహస్వామి, సంధి డానియల్ ,రేపు బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు అందరూ సహాయం చేయండి : దారం అనిత. జన సైనికులు ముందుండి సహాయ చర్యల్లో పాల్గొనాలి



**రామసముద్రం. సెప్టెంబర్ 4 అక్షర విజేత.**

రామసముద్రం మండల కేంద్రంలోని జనసేన రాయలసీమ జిల్లా కోఆర్డినేటర్ దారం అనిత పర్యటించారు. ఆమెకు జనసేన నాయకులు జనసైనికులు బలిజ సంఘం నాయకులు ఘన స్వాగతం పలికారు.బలిజి వీధిలో జనసేన నాయకులతోనా జనసైనికులతోన సమీక్ష సమావేశం ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో మూడు జిల్లాల వరద ప్రభావం ఎక్కువ ఉండటంతో విజయవాడ ప్రధానంగా చిన్న భిన్నం అయిపోవడంతో మన అధినేత డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ కోటి రూపాయలు విరాళాన్ని అందించడం ఆనందంగా ఉందన్నారు.ఆయన అడుగుజాడల్లోనే మనము నడవాలని ఈరోజు నుండి వరద బాధితుల సహాయం కోసం జనసేన నాయకులు సైనికులు మీ వంతు సహాయ చర్యలు చేయాలని మండల హెడ్ క్వార్టర్ లోని మీకు తెలిసిన వారి దగ్గర ప్రజల దగ్గర వారికి తోచిన సహాయం వారు అందించాలనితెలిపారు.ఆమె స్వయంగా కొంగుచాచి దుకాణాల దగ్గర వరద బాధ్యతల వివరాలు తెలిపి సహాయం చేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బేకరీ జనార్ధన్, గందోడి అంజప్ప,ఫోటో స్టూడియో శ్రీ నివాసులు,లక్ష్మీపతి,సూరి,కోల హరినాథ్,సురేష్,గిరీష్,ప్రకాష్, బలిజ సంఘం నాయకులు జన సైనికుడు జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మందు బాబులకు జరిమానా విధించిన కోర్టు....




అక్షర విజేత కోటనందూరు.

కాకినాడ జిల్లా, కోటనందూరు పోలీస్ స్టేషన్ పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగి పట్టుబడిన ఏడుగురు వ్యక్తులకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు చొప్పున తునికోర్టు జరిమానా విధించిందని, అలాగే మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి పదివేల రూపాయలు జరిమానా విధించిందని కోటనందూరు ఎస్సై టీ రామకృష్ణ తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించినా, మద్యం సేవించి వాహనాలు నడిపిన సహించేది లేదని అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత.. మట్టి వినాయకుడిని పూజిద్దాం కాలుష్యాన్ని నివారిద్దాం...

**ప్రతి ఏడాది వేలాది విగ్రహాలు అందించడం అభినందనీయం**

**భీమవరం జైత్ర బిజినెస్ సొల్యుషన్స్ ఆధ్వర్యంలో “5 వేలు వినాయక ప్రతిమలను” పంపిణీ చేసిన...**

**జిల్లా కలెక్టర్ నాగరాణి, ఎమ్మెల్యే అంజిబాబు, జెసి రాహుల్ కుమార్ రెడ్డి...**

**అక్షరవిజేత,భీమవరం :**
పర్యావరణ పరిరక్షణకు సమిష్టగా కృషి చేయాలని, పర్యావరణాన్ని పరిరక్షించడంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. జైత్ర బిజినెస్ సొల్యుషన్స్ (భీమవరం డాట్ కామ్), వెస్ట్ బెర్రీ స్కూల్, శ్రీభగవాన్ ట్రేడర్స్ ఆధ్వరంలో “5 వేల ఉచిత మట్టి వినాయక ప్రతిమ”లను జెపి రోడ్డులోని శ్రీభగవాన్ ప్లాజా వద్ద జిల్లా కలెక్టర్ నాగరాణి, ఎమ్మెల్యే అంజిబాబు, జెసి రాహుల్ కుమార్ రెడ్డి చేతులమీదుగా పంపిణి చేశారు. జిల్లా కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించాలనే సంకల్పంతో మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేయడం అభినందనీయమని, ప్రతిక్షణం వాతావరణ కాలుష్యంతో మనిషి జీవిస్తున్నాడని, శబ్ద, జల వాయువు కాలుష్యాలతో అంతుపట్టని వ్యాధులు సంక్రమిస్తున్నాయని, వినాయక చవితి పూజలో మట్టి విగ్రహాలతోనే పూజించి పర్యావరాన్ని కాపాడాలని అన్నారు. మ్మెల్యే పులపర్తి రామాంజనేయులు ( అంజిబాబు) మాట్లాడుతూ భారతీయులందరూ సంప్రదాయంగా జరుపుకునే తొలి పండుగ వినాయక చవితి అని, ఆ చవితి వేడుకలకు వేలాది విగ్రహాలను ఉచితంగా అందించడం గొప్ప విశేషమని, గత 11 సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నిర్వాహకులు సుబ్బరాజును అభినందించారు. జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించడంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు. మట్టి విగ్రహాలను పూజిద్దాం.. పర్యావరణాన్ని రక్షిద్దాం.. అనే నినాదంతో ప్రతిఒక్కరు ముందుకు సాగాలని అన్నారు. వెస్ట్ బెర్రీ స్కూల్ డైరెక్టర్ నడింపల్లి మహేష్ కుమార్ వర్మ, శ్రీభగవాన్ ట్రేడర్స్ నడింపల్లి వెంకట రామరాజు, గాదిరాజు సుబ్బరాజు, శ్రీవిజ్ఞాన వేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి, కంతేటి వెంకటరాజు మాట్లాడుతూ వినాయక చవితి పండుగను మట్టి విగ్రహాలతోనే చేయాలనీ, జైత్ర బిజినెస్ సొల్యుషన్స్ సంస్థ గత 13 సంవత్స రాలుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీ యమని అన్నారు. కార్యక్రమంలో కలిదిండి బలరామరాజు, ది భీమవరం ఆక్వా డీలర్స్ అసోసియేషన్ కార్యదర్శి వేగేశ్న రమేష్ రాజు, ఆదిత్య స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, మంతెన రామ్ కుమార్ రాజు, పేరిచర్ల లక్ష్మణ వర్మ, ఆశా కిరణ్, వెస్ట్ బెర్రీ స్కూల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం మానవత్వం

**ఎమ్మెల్యే అంజిబాబుకు వరద బాధితుల సహాయార్ధం రూ.75 వేలు సహాయం**

**అందించిన కృష్ణ బలిజ టీడీపి బిసి రాష్ట్ర సాధికారిత కమిటీ సభ్యులు త్రిమూర్తులు**

**అక్షరవిజేత,భీమవరం:**
ఆపదలో ఉన్నవారినిఅదుకోవడం మానవత్వమని, అందరూ చేయి చేయి కలిపితేనే వరద పరిస్థితుల నుండి ప్రజలను రక్షించుకోగలుగుతామని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు ( అంజిబాబు) అన్నారు. వరద బాధితుల సహాయార్ధం కృష్ణ బలిజ టీడీపి బిసి రాష్ట్ర సాధికారిత కమిటీ సభ్యులు గంటా త్రిమూర్తులు ఆధ్వర్యంలో రూ 75 వేలు సహకారాన్ని ఎమ్మెల్యే అంజిబాబుకు అందించారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ ఏదైనా అనుకోని విపత్తు సంభవించినప్పుడు మంచి ఆలోచన చేసి బాధితులకు సహాయం అందించవలసిన అవసరం ఎంతైనా ఉందని, పరద బాధితుల సహాయార్ధం కృష్ణ బలిజ టీడీపి బిసి రాష్ట్ర సాధికారిత కమిటీ సభ్యులుముందుకు రావడం అభినందనీయమని, దాతలు ముందుకు వచ్చి సహకారాలను అందించాలని అన్నారు. గంటా త్రిమూర్తులు మాట్లాడుతూ వరద బాధితులకు సుమారు 200 కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందించే విధంగా గంటా నరసింహమూర్తి చే రూ 75 వేలు పంపిస్తున్నామని, బాధితులను ఆదుకోవడానికి మా సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు మెంటే పార్థసారథి, మద్దుల రాము, యలమంచిలి శ్రీను, మరపట్ల శ్యామ్ బాబు, విన్నకోట వినాయక్, కాపా అమర్ బాబు, సాయి రామ్, గంటా వెంకన్న, గొలగని దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.పేద విద్యార్థికి రూ. 15 వేలు ఆర్థిక సహకారం ప్రతిభ కలిగిన విద్యార్థులను ప్రోత్సహిస్తే మరింత విద్యావంతులుగా ఎదుగుతారని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రతిభ కలిగిన



పేద విద్యార్థికి రూ.15 వేలు ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే అంజిబాబు అందించారు. భీమవరం శ్రీఆదిత్య డిగ్రీ కళాశాలలో ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థి సలాది సాయి దీపక కు దాతలు విశ్వకవి రఘుబాబు, భీమాల శ్రీరామ్మూర్తి, మన్నె శ్రీను, తులసి రాంబాబులు రూ 15 వేలు సహాయాన్ని ఎమ్మెల్యే అంజిబాబు చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో భీమాల శ్రీరామ్మూర్తి, వారణాన్ రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# యనమలను మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్

**కూటమి కలిసి కట్టుగా పనిచేయాలని యనమల పునరుద్ఘాటన....**

**అక్షర విజేత కోటనందూరు.**
తెలుగు దేశం,జనసేన,బీజెపీ కూటమి సమిష్టిగా పనిచేయాలని టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు పునరుద్ఘాటించారు తెలుగు దేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడ ను కాకినాడ పార్లమెంటు సభ్యుడు తంగెళ్ళ శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈసందర్భంగా యనమల, ఉదయ్ శ్రీనివాస్ కాకినాడ జిల్లా, అభివృద్ధి ప్రణాళికలపై చర్చించారు.రాజకీయ అంశాలపై కూడా చర్చించారు.వరదలు.పునరావాస తదితర అంశాలపై సమీక్షించారు.యువ నాయకత్వం ప్రజల ఆశలు ఆకాంక్షలు నెరవేర్చాలని యనమల సూచించారు.అంతకు ముందు ఇక్కడికి వచ్చిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కు టీడీపీ నేతలు యపమల రాజేష్, సుర్ల లోవరాజు, మోతుకూరి వెంకటేష్, చింతంనీడి అబ్బాయి, యనమల లచ్చబాబు తదితరులుఘనస్వాగతం పలికారు.ఎంపి తంగెళ్ళ వెంట తుమ్మల రామస్వామి (బాబు),తమ్మలపల్లి రమేష్,చోడిశెట్టి గణేష్,మోహన్ రంగా,జనసేన శివ, గుండా రమణ,ఇందుగపల్లి శ్రీనివాస్ ,, ఖండవల్లి గణేష్, దండెం సురేష్ తదితరులు పాల్గొన్నారు.విజయవాడ వరద బాధితులకు మమత హాస్పిటల్ ఆర్థిక సహాయం..

రోగులకు మెరుగైన సేవలందించడంలో ముందు వరసలో నిలిచిన తుని మమత హాస్పిటల్ యాజమాన్యం సేవా దృక్పథం శభాష్ అనిపించుకుంది.విజయవాడ వరద బాధితుల సహాయ నిధికి మమత హాస్పిటల్ వైద్యురాలు డాక్టర్ రుత్తల పుష్ప రమావాణి ఎంపి తంగెళ్ళ ఉదయ శ్రీనివాస్, పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు లకు రెండు లక్షల రూపాయల చెక్కు అందజేసారు.హాస్పటల్ యాజమాన్యాన్ని యనమల అభినందించారు.



## చిన్నారులపై కుక్కల దాడి.. ఒకరి పరిస్థితి



**అక్షర విజేత అనంతపురం ప్రతినిధి**
అనంతపురం జిల్లాలో వీధి కుక్కలు చిన్నారులపై దాడికి పాల్పడ్డాయి. తాడిపత్రి మండల పరిధిలోని చిన్నపొలమడకు చెందిన ముగ్గురు చిన్నారులు ఆడుకుంటున్న సమయంలో వీధికుక్కలు ఒక్కసరిగా దాడి చేశాయి. దాడిలో మనోజ్ కుమార్, తన్వీశ్, కౌశిక్ రెడ్డి అనే చిన్నారులకు గాయాలు కావడంతో తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వారిలో మనోజ్ కుమార్ పరిస్థితి విషమంగా ఉండటంతో అనంతపురం తరలించారు.

## విజయవాడ వరద బాధితులకు ఆహారాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు





**అక్షర విజేత. దేవరపల్లి**
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు విజయవాడ వరద బాధితుల సహాయార్ధం నడుం బిగించిన గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు. బుధవారం విజయవాడ 21 డివిజన్లో ఆహార పొట్లాలను ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు స్వయంగా అందజేశారు. వరద బాధితులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని అధైర్య పడద్దని భరోసా ఇచ్చారు.

## అవసరమైతే తప్పా బయటికి రావద్దు -ఎస్సై దుర్గా మహేశ్వర రావు

**అక్షర విజేత / బుట్టాయిగూడెం.**
ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఏజెన్సీ ప్రాంతంలో ఉన్నటువంటి కల్వర్టులు మరియు రహదారుల పై వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తున్నది. ఈ సందర్భంగా అక్షర విజేత బుట్టాయిగూడెం ఎస్సై ని అడుగగా మండలంలో గల ప్రజలందరికీ తెలియజేయునది ఏమనగా బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాను కారణంగా మన మండలంలో గల వాగులు వంకలు పొంగిపొర్లుతున్న కారణంగా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని మరియు అత్యవసరమైతేనే తప్పా ఇళ్ల నుంచి బయటికి రావద్దని పోలీస్ శాఖ వారు ఆదేశించడమైనది. ప్రజలంతా అప్రమత్తంగా ఉండి ఎటువంటి ఆస్తి మరియు ప్రాణ నష్టం వాటిల్లకుండా చూసుకుంటూ పోలీసువారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు . కల్వర్టులు మరియు ప్రవాహాల వద్ద తమ సిబ్బందితో నిరంతరం పహారా కాస్తున్నామని , ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. దూర ప్రాంతాల నుండి వచ్చే ప్రయాణికులు తమ ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పశువుల కాపరులు తమ యొక్క పశువులను కాలువ పరివాహక ప్రాంతాలలో కాకుండా మైదాన ప్రాంతాలలో ఉంచాలని కోరారు . వర్షాకాలంలో ఎవరు కూడా చెట్ల వద్ద ఉండరాదని సమీపంలో ఉండే గృహాలకు చేరుకోవాలని ఆయన సూచించారు. విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని అన్నారు . వాగుల వద్ద నిఘా ఉంచిన తమ సిబ్బంది వద్ద లైఫ్ జాకెట్లు అందుబాటులో కలవని , అత్యవసర పరిస్థితుల్లో వాగు దాటే అవకాశం వచ్చినప్పుడు తప్పనిసరిగా లైఫ్ జాకెట్లు ధరించాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో రైటర్ రాంప్రసాద్ మరియు కానిస్టేబుల్ సత్యనారాయణ మొదలగువారు పాల్గొన్నారు.



# ఆపత్కాలంలో సేవాహస్తం

## విపత్తు వేళ ప్రజలు సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలి

## ప్రెస్‌క్లబ్ సేవలు ప్రశంసనీయం:ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు

## విజయవాడ వరదబాధితులకు ప్రెస్‌క్లబ్ చిలకలూరిపేట వితరణ

**అక్షర విజేత చిలకలూరిపేట**

చిలకలూరిపేట: ఆపదలో ఉన్నవారికి తామున్నాంటూ భరోసా ఇస్తూ ఆహారాన్ని, మంచినీటిని అందజేస్తున్న ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట సేవలు ప్రశంసనీయమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. విజయవాడలో వరద విపత్తులో చిక్కుకొని అలమటిస్తున్న బాధితుల కోసం ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట, దాతల సహకారంతో 1000 మందికి సరిపడ విజిటేబుల్ పలావు, మంచినీటి బాటిళ్లను బుధవారం తరలించారు. ఆహారాన్ని తీసుకువెళ్లే వాహనాన్ని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధితుల వేదనలను, వారి కష్టాలను వెలుగులోకి తెచ్చే పాత్రికేయులు తాము సైతం అంటూ సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. కష్టాల్లో ఉన్నవారికి నిడనవుతూ, ఆపదలో ఉన్నవారికి తోడౌతూ ప్రజలు కూడా సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. విపత్తు వేళ ఆపదలో ఉన్నవారికిఆపన్నహస్తంఅందించటంలోనే మానవత్వం ఇమిడి ఉంటుందన్నారు. విజయవాడలోని పరిస్థితులు తమను కలిచి వేశాయని, బాధితులకు తమ వంతుగా సహాయ, సహకారులు అందించటానికి దాతల సహకారంతో ఆహారాన్ని, మంచినీటిని అందజేస్తున్నామని ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట అధ్యక్షులు అడపా అశోక్ కుమార్ చెప్పారు. క్లబ్ సభ్యులు సైతం ఈ కార్యక్రమంలో పాలు పంచుకున్నారని వెల్లడించారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో సహకారం అందించిన దాతలు గ్రరెబాబురావు,కేవి కోటీశ్వరరావు, ఎన్. హనుమంతరావు, దొరడ్ల. కోటేశ్వరావు, కే. శ్రీనివాసరావు,ప్రత్యేక అభినందనలు ప్రెస్ క్లబ్ తరుపున తెలియజేశారు. నడుము లోతు వరద నీటిలో సైతం ప్రెస్ క్లబ్ సభ్యులతో కలసి ఆహార పొట్లాలు,మంచినీటి బాటిళ్లను అందజేసిన తెలుగుదేశం పార్టీ నాయకులుషేక్ అజారుద్దీన్,అబ్దుల్ రౌఫ్, జి .సీ.యూత్ సభ్యులు షేక్ కరిముల్లా. మజరుద్దీన్, మహమ్మద్ రఫీ.మహమ్మద్, మాలిక్, మన్సూర్, సాదిక్,అల్లా ఉద్దీన్, మటన్ సుభాని ధన్యవాదాలు తెలిపారు



ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ప్రెస్ సెక్రటరీ షేక్ దరియావలి, ఉపాధ్యక్షులు కొచెర్ల చందు, జాయింట్ సెక్రెటరీ సుందర్ బాబు, రావి పాటి రాజా, సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు

# సిడి మహోత్సవ వేడుకల్లో వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు బండి కిష్టప్ప





**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**

రాయదుర్గం పట్టణంలోని సిడి మహోత్సవ వేడుకల్లో వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు బండి క్రిష్టప్ప అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం రాయదుర్గం పట్టణంలోని దొణ మారెమ్మ, కోటలో ఓబడాచారి కాలనీలో పెద్ద మారెమ్మ దేవాలయాల్లో ఆయా ప్రాంతాల భక్తులు, ప్రజలు ఆనవాయితీగా నిర్వహించే సాంప్రదాయబద్ధమైన అమ్మవార్ల సిటీ మహోత్సవ వేడుకలు నిర్వహించారు సంక్షేమ సేవా సమితి ఉపాధ్యక్షులు మలకన్న, ప్రధాన సలహాదారు తలారి రాజప్ప, వాల్మీకి యూత్ హరీష్ కుమార్, గ్రామ దేవతులకు ప్రత్యేక పూజలు చేయించి అమ్మవారికి మొక్కులు తీర్చుకొని అమ్మవారి ఆశీస్సులను పొందారు. గ్రామాలు దేవతుల దేవాలయాల్లో అర్చకులు ప్రసాదాలు అందజేసి ఆయన పరివారంను సన్మానించి ఆశీర్వదించారు. గ్రామ దేవతుల వేడుకల్లో ఈ సందర్భంగా సేవా సమితి సభ్యులు తిప్పేస్వామి, అజయ్ టైలర్ రఘు, ఉపాధ్యాయులు వాల్మీకి చిన్న వీర, మిత్రులు విశ్రాంతి ఉద్యోగి గొల్ల గోపాల్, చిరు వ్యాపారి భీమరాజులు, చంటి యాదవ్ తదితరు లు పాల్గొన్నారు.

## రెండు తెలుగు రాష్ట్రాల్లో సంభవించిన వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించాలి

# దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు

## వడ్లమూరి కృష్ణ స్వరూప్ డిమాండ్

**తెక్షరవిజేత,పాయకరావుపేట.**

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో సంభవించిన వరదలను తక్షణమే జాతీయ విపత్తుగా ప్రకటించి రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు సహాయం చేసి ఆదుకోవాలని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్ కేంద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రానికి ఒడు వేలు కోట్లు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఐదు వేలు కోట్లు నిధులు విడుదల చేయాలని కృష్ణ స్వరూప్ డిమాండ్ చేశారు. ఈ వరదల కారణంగా చనిపోయిన మృతుల కుటుంబాలకు ఏబై లక్షలు, గాయపడిన వారికి ఐదు లక్షలు, సర్వస్వం కోల్పోయిన వారికి మౌలిక సదుపాయాల కల్పన కోసం పది లక్షలు, వ్యవసాయ కూలీలకు రెండు లక్షలు, రైతు పంటలకు రెండు లక్షలు రూపాయలు నష్ట పరిహారం చెల్లించాలని, ఇళ్ళు కూలిపోయిన వారికి ఉచితంగా ఇళ్ల నిర్మాణం చేపట్టాలని, వరద బాధితుల ప్రజలందరికీ అన్ని రకాల పన్నులు, ఫీజులు రద్దు చేయాలని, బాధితులకు 50 కేజీల బియ్యం, ఐదు కేజీలు పప్పు, నిత్యావసర వస్తువులు, వంట పాత్రలు, మంచినీరు, ఆహారం, బెడ్ షీట్ లు ఉచితంగా సరఫరా చేయాలని, విద్యుత్ ను పునరుద్ధరించాలని, మందులు సరఫరా చేయాలని, ప్రజాప్రతినిధులందరూ బాధితులకు సహాయం అందించి సహకరించాలని కృష్ణ స్వరూప్ పిలుపు నిచ్చారు. చెరువులు, కుంటలు, కాలువలను కబ్జా చేసి, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసి, అక్రమంగా నిర్మాణం చేపట్టడం వలన వరద నీరు నివాసాలను ముంచెత్తడం జరుగుతుందని సహజ పకృతికి విరుద్ధంగా మానవ తప్పిదాలు ప్రభుత్వ తప్పిద విధానాలు వలనే తుఫానులో వరదతో మొత్తం ముంచెతుందని తెలిపారు. ప్రాణ, ఆస్తి నష్టం తీవ్రంగా జరుగుతుందని కృష్ణ స్వరూప్ ప్రకటించారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సిలివేరి వసంతరావు, ప్రధాన కార్యదర్శి బీరం సతీష్ కుమార్, పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ గోలి నరేష్ తదితరులు పాల్గొన్నారు.




## వెంటనే వారిపై చర్యలు చేపట్టాలి

## మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి



**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**

డి.హిరేహాళ్ మండలంలోని ఓబుళాపురం మండలంలోని మైనింగ్ కంపెనీలు లీజు ఏరియా నుంచి ఇనుప ఖనిజాన్ని కొందరు వ్యక్తులు దొంగతనం చేశారు దగ్గరలోని స్పాంజ్ ఐరన్ ఫ్యాక్టరీలకు అమ్మిన విషయంపై అధికారులు చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు.ఓబులాపురం మండలంలోని అక్రమంగా ఇనుప ఖనిజాన్ని దొంగిలించి అక్రమంగా తరలిస్తూ అమ్ముకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని సీబీఐ డైరెక్టర్కు మాజీఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి లెటర్ రాశారు.

## బుడమేరు ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలపై డి.జి.పి సమీక్ష



**అక్షర విజేత, కృష్ణా జిల్లా బ్యూరో**

విజయవాడ నగరంలో నీట మునిగిన ప్రాంతాల్లో సహాయక చర్యలపై రాష్ట్ర డి.జి.పి ద్వారక తిరుమల రావు బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలంధరికి ఆహారం మరియు తాగు నీరు అందాలనే ఉద్దేశంతో ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం వద్ద నుండి వాహనాల ద్వారా ఆహారం మరియు తాగు నీరు వరద ప్రాంతాలలోని భాధితులందరికి అందే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు..ప్రజలను రక్షించి పునరావాసానికి తరలించే సహాయక చర్యలలో ఎటువంటి లోపాలు తలెత్తకుండా ఉండేవిధంగా కమాండ్ కంట్రోల్ నుండి డ్రోన్ కెమెరాల ద్వారా రాష్ట్ర పోలీస్ ఉన్నతాధికారులు పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు సిబ్బందికి తగిన ఆదేశాలు మరియు సూచనలు జారీ చేస్తున్నామని అన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వం, పోలీస్ శాఖ మరియు ఇతర శాఖల సహకారంతో అన్ని రకాల సహాయక చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు.

## పాయకరావుపేట సిఐగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన అప్పన్న



**అక్షరవిజేత,పాయకరావుపేట.**

పాయకరావుపేట సిఐగా జి అప్పన్న బుధవారం ఉదయం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. పోలీసు ఉద్యోగుల సాధారణ బదిలీల్లో భాగంగా అప్పన్నను పోలీసు ఉన్నతాధికారులు ఇటీవల పాయకరావుపేట పోలీస్ స్టేషన్ కు బదిలీ చేశారు. ప్రస్తుతం ఎస్ రాయవరం పోలీసు స్టేషన్లో సిఐగా పనిచేస్తోన్న అప్పన బదిలీపై పాయకరావుపేట స్టేషన్ కు వచ్చారు. సిఐ అప్పన్న గతంలో నక్కపల్లి పోలీసు స్టేషన్లో ఎస్ఐగా, అడ్డురోడ్డులో ట్రాఫిక్ ఎస్ఐగానూ పని చేశారు. సిఐగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన సిఐ అప్పన్నకు స్టేషన్ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.